Reg. No. 1118. 315814 దినపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 18-8-43 No. 117

సిసిలీయుద్ధం ముగింపు—అక్షసేనల ఉపసంహరణ

లండను, ఆగస్టు 17:—

అమెరికాసంయుక్తరాష్ట్రముల సేనలు నేడుదయం సిసిలీదీవిలో శత్రువుచేతిలోనున్న అఖరు పట్టణమగు మెస్సీనాను ఆక్రమించినట్లు మిత్రమండలి ప్రకటనలో కలదు. ఇంతటితో సిసిలీయుద్ధం సమాప్తమైనది. మిత్రసేనలకు అఖండమగు విజయం చేకూరినది.

అక్షసేనల ఉపసంహరణ

ఆగస్టు 17 వ తేది జర్మను ఇటాలియను సేనల ఆఖరుజట్టు సిసిలీ ఖాళీచేసి ఇటలీ చేరుకొన్నదని జర్మను సైనికాధికారవర్గము ప్రత్యేకముగా ప్రకటించెను. ఆఖరుదళములో సుమారు ఇరవై సిమిషుల సేపు ఏ గాటిగా తమసేనను ఇటలీకి జేరవేయుటకు శత్రువు నావలు పాటుపడెను. ఫ్రాన్సునుండి బ్రిటిషు సేనలు డన్కిర్కు నుండి పారిపోయినరీతిగా సిసిలీలో శత్రుబలము నశింపక్షుడు దుర్గతి సంప్రాప్తమైనది. డన్కిర్కు నుండి బ్రిటిషుసైన్యంలో అత్యధికభాగము క్షేమముగా బ్రిటనుకు తిరిగివచ్చెను. ఇప్పుడు సిసిలీనుండి ఎంత శత్రుసేన ఇటలీ చేరుకున్నదో, మిత్రమండలి తనకు మెస్సీనా ప్రదేశమున చిక్కిన ఖైదీలను లెక్కించిన తర్వాతగాని తేటపడదు. శత్రువు వీలైనంతవరకు యుద్ధము తప్పించుకొనుటకే యీ దీవిలో మొట్టమొదటినుండి ప్రయత్నించెను నిలువబడి యుద్ధము చేసినది ఒక్క మెస్సీనా దాపునకే.

ఒక సామాన్యత

అష్టమబ్రిటిషుసైన్యమునకు సంబంధించిన ఒక చిన్న సైనికుల జట్టు అనితరసహాయముగా, మెస్సీనాకు 8 మైళ్లదూరమున నావలపై వచ్చి దిగెను. ధైర్యసాహసములతోకూడిన ఇటువంటిచర్యల ముందు శత్రువుల పట్టుదల పనికి రాలేదు.

మెస్సీనా వదిలిపోయిన విధం

బ్రిటిషుసైన్య మీ విధంగా దక్షిణమునుండియు అమెరికను సైన్యము పడమటి నుండియు మెస్సీనావంకకు త్రోసికొనిరాగా వచ్చుటవల్ల ఇంతశీఘ్రముగా ఆటకట్టినది. అష్టమ బ్రిటిషుసైన్యమునకు టార్మీనా ఉత్తరమున శత్రుప్రతిఘటనము పొడమూపెను కాని దానిని గడచుటకు ఎక్కువకాలము పట్టలేదు. ఇచ్చటనుండిన రెండు ఇటాలియను రెజిమెంట్లును చెదరగొట్టి జర్మనుసేనను చెదరగొట్టుట అంతకష్టమనిపించలేదు. వ్యూహనిర్మాణం ప్రకారం స్థయిర్యముతో శత్రువు యుద్ధముచేయుస్థితి ముందే అంతమందెను. అచ్చటచ్చట తిరుగుదాడులుకూడ త్వరలోనే శాంతించెను.

ఉభయపక్షాలు బాకుఫిరంగి లుపయోగించుకున్నారు

ఇప్పుడు ఇటలీ కోస్తానుండి సిసిలీలోని మిత్రసేనపై శత్రుఫిరంగిసుండ్లు వర్షింపబడుచున్నవి. సిసిలీనుండి నూరు మిరిమిటర్ల ముఖసంస్థమగల ఫిరంగులను అమెరికనులు ఇటలీ కోస్తావంకకు కాల్పుచున్నారు.

మెస్సీనావంకకు తూర్పుగావచ్చిన ఏడవ అమెరికను సేనసుకూడ శత్రువు ఎదిరించకుండ వారివిడువలేదు. 16 వ తేది అష్టమ బ్రిటిషుసైన్యము సాంటిరిస్సా డీరివాను, అమెరికనుసైన్యం మాంపుర్టిసాంగియోర్డియోగెస్సీలను చేరుకొన్నతర్వాత, మెస్సీనా శత్రువు చేతిలో నుండునది కొన్ని గంటలే అని విదితమయ్యెను.

ఇటలీకి మెస్సీనా సామీప్యము

మెస్సీనా, సిసిలీలోగల పెద్ద పట్టణములలో రెండవది. జనాభా రెండు లక్షలు. ఈ పట్టణములో రసాయనిక పరిశ్రమలు కొన్నివలవు. మెస్సీనానుండి సముద్రము మీద ఐదు మైళ్లు ప్రయాణము చేసిన, ఇటలీలో అడుగుపెట్ట వచ్చును. ఇటలీలోని నేపిల్సు నగరమునకు 200 మైళ్ల దూరము. ఇటలీ తూర్పు కోస్తాకూడ ఇచ్చటి నుండి ఎక్కువ దూరముకాదు. 1908 లో భూకంపమువల్ల నాశనమై అప్పుడు పునర్నిర్మితమగుటవల్ల దీనికి నూతన నిర్మిత నగరముల పోలికలుండెను.

దండయాత్ర నావలు

సిసిలీలో కటేనియాదగ్గర మిత్రసైనికులను ఎక్కించుకొనునావలు యుద్ధనావల సహాయముతో సిద్ధముగానున్నవి. బహుశః ఇవి ఇటలీచే సిద్ధపరుపబడిన నావలై యుండవచ్చును.

మిత్రమండలి తరువాతికార్యక్రమం

సిసిలీపని పూర్తియైనది కనుక క్రీటుదీవి స్వాధీనమునకు మిత్రమండలి పాటుపడి అచ్చటినుండి గ్రీసు మొదలగు బాల్కనుదేశములలో జొరబడవచ్చునని శత్రువు భయముగానున్నది. క్రీటు, సార్డీనియాలో, లీరాసులలో ముట్టడి ఉత్తరువును ప్రజలకు వర్తింపజేసి జర్మనులు యుద్ధము సాగించుటకు వలయు కట్టుదిట్టములు చేసికొనుచున్నారు. రోడ్సు సామాస్ దీవులలో తమ సేనలను చాలా జాగ్రత్తగా ఉండవలసినదని హెచ్చరించిరి.

మెస్సీనా విధ్వంసం

సిసిలీలో జూలైనెలలో 12500 సార్లు మిత్రవిమానములు శత్రుస్థావరములపై ఎగిరెను. అన్ని పట్టణములలోను బాగా దెబ్బతిన్నది, మెస్సీనా. మెస్సీనానుండి పారిపోవు తమసేనను మిత్ర విమానము లేమీ చేయకుండ రక్షించుటకై జర్మనులు విమాన విధ్వంసక ఫిరంగులను అపరిమితముగా నుంచిరి. మధ్యధరాప్రాంతమున వేరెచ్చటనా ఇన్నిటి నుంచలేదు. ఏనప్పటికి మిత్రవిమానములు నిర్భయముగా బాంబు పరంపరలను కురిపించెను. సిసిలీయుద్ధము చివ్వరి రోజులలో మెస్సీనా రేవు చెడిపోవుటవల్ల అది ఉపయోగపడలేదు. మెస్సీనాకు చుట్టుప్రక్కల నున్న స్థలములనుండి 20 మైళ్లు ప్రయాణముచేసి శత్రుసావలు సైనికులను జేరవేయవలసి వచ్చెను.

క్విబెకుకు రూజ్‌వెల్టు రాక

ఇటలీదండయాత్ర ఏర్పాటులు ముగిసినవి

ఉత్తరువులకై ఈ సెనుహోవరు ఎదురుచూచుచున్నాడు

క్విబెకు, ఆగస్టు 18:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులగు రూజ్వెల్టుగారు బ్రిటిషుప్రధాని చర్చిలుగారితోను కనడా ప్రధాని కింగుగారితోను మాట్లాడుటకుగాను కనడాలో క్విబెక్‌నగరంలో దిగినపుడు పౌరులసంతసమునకు ఎల్లలేకుండెను.

హరిహాప్కిన్సు స్టీఫెన్ ఎర్లీగార్లును గ్రేసుటలముకన్యగారును రూజ్వెల్టుగారితోసహా వచ్చిరి. ఎర్లీగారు రూజ్వెల్టుగారి కార్యదర్శి, గ్రేసుకన్య వారి స్వంతి కార్యదర్శి.

చర్చిలుగారును కనడాప్రధాని మెకెంజీ కింగుగారును కనడా గవర్నరు జనరలు ఎత్లోన్ ప్రభువుగారును కనడా సైనికాధికారులును రూజ్వెల్టుగారిని సన్మానించి ప్రభుత్వభవనము చేర్చిరి. ప్రభుత్వభవనము చేరగానే రూజ్వెల్టు చర్చిలుగార్లు ముఖ్యమగు సంభాషణలు ప్రారంభించిరి. చీమలోపల కుపోకుండ, చుట్టుపైనికులు కాపుకాస్తున్నారు.

క్విబెక్ నగరమున, బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రముల ప్రధాన సైనికాధికారులుమాత్రమే కాక, మిత్రమండలి సలుపు దండయాత్రలకు కార్యక్రమము నిర్ణయించు సైనికనిపుణులు కూడ హాజరై చర్చలు చేయుచున్నారు.

ఐసెన్‌హోవరు పాల్గొనెదరా?

సిసిలీయుద్ధమును జయప్రదముగా సాగించిన సర్వసేనానియగు ఐసెన్‌హోవరుగారు కూడ క్విబెక్ వచ్చిరా లేక రానున్నారా అని అడుగగా ప్రభుత్వాధికారులు ప్రశ్నకు బదులు చెప్పక యూకీభావము వహించిరి.

ఇటలీపై దండయాత్ర

రూజ్వెల్టు చర్చిలుతోను కెనడా సైనికాధికారులతోను సంప్రతించినతర్వాత ఇటలీపై దండయాత్రకు ఉత్తరు వొసగ గలరు. సిసిలీలో విజయులైన ఐసెన్‌హోవరుగారు ఇటలీపై దండెత్తుటకు సకల సన్నాహములు పూర్తిచేసి ఉత్తరువుకొరకు ఎదురుచూచుచున్నారని చెప్పబడుచున్నది.

కార్డెలు హుల్ క్విబెకు వెళ్లును

అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగమంత్రి యగు హుల్‌గారు తానుకూడ నాలు గైదు రోజులలో క్విబెకు పోదునని రి. రాజకీయ విషయములుగూడ అచ్చట చర్చకు వచ్చును. రష్యాతో సంబంధంగూడ ఈ విషయములలో ఒకటా అని అడుగగా హుల్‌గారు సూటిగా జవాబు చెప్పలేదు. కాని దీనినికూడ విచారింతు రనియే వారి అర్థమైయుండును.

రష్యా అమెరికా మైత్రి

యుద్ధము సాగించు విషయమున, రష్యా అమెరికా సంయుక్తరాష్ట్రములమధ్య, అత్యంత స్నేహసహకార భావములు నెలకొనియున్నవని హుల్‌గారు వక్కాణించిరి. ఇటలీపై దండయాత్రకు సిసిలీ ఆక్రమణము చాలా ఉపకరించునని రి.

ఈడెను రావచ్చును

బ్రిటిషువిదేశాంగమంత్రి యగు ఈడెను గారుకూడా క్విబెక్ సమావేశమునకు హాజరుకావచ్చును. యుద్ధతంత్రమువిషయంలో చర్చిలుగారు ముఖ్యంగా ఈడెనుగారి సలహానే తీసికొనుచుందురు.

రష్యా జపానుతో తలపడవచ్చును

ఇటలీపడిపోయి, జర్మనీకి బ్రిటిషు అమెరికను సేనలవల్ల రెండవరంగం ఏర్పడినప్పుడు రష్యా జపానుతో యుద్ధము పెట్టుకొనవచ్చుననియు, ఆసంగతిగూడ చర్చిలు రూజ్వెల్టుగార్ల సంభాషణలలో మెదిలినదనియు వాషింగ్టనుపోస్టు పత్రికవార్త ప్రకటించెను. అట్లు జరుగునపుడు జపానుకు సమీపమునున్న రష్యాప్రాంతమున కాంచట్కాలో బ్రిటిషు అమెరికాలకు విమానాశ్రయము లొసగుటకు రష్యాప్రభుత్వము అడ్డుచెప్పదు. అందుకు తగిన సౌకర్యములు కూడ కల్పించును.

రోంనుంచి అక్షసేనల ఉపసంహరణ

లండను, ఆగస్టు 17:—

బుడాపెస్టు రేడియోకథనం:— ఆదివారం, సోమవారం రోంలోని అక్షసేన ఖాళీచేసి వెళ్లెను. ఇటాలియన్ యుద్ధశాఖవారి పరికరములుగూడా మార్చబడెనని బెర్నునుంచి వార్త వచ్చినది.

ద్వితీయ రంగారంభ సూచనలు

మెస్సీనా ఆక్రమణ—రష్యా ఉత్సాహము

మాస్కో, ఆగస్టు 17:—

మాస్కోలోని రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు: సిసిలీలోని కట్టకడపటి శత్రుస్థానమగు మెస్సీనాను కూడా మిత్రసేనలు ఆక్రమించెను. ఈ వార్త రష్యాలో మాస్కోనగరమందు శుభవార్తగా హర్షింపబడుచున్నది. ఇటలీమీద కికదండయాత్ర సాగుననియు మిత్రసేనలు అచట ద్వితీయ రంగమగు ననియు రష్యా ఆసించుచున్నది. ఇటు తూర్పున జర్మనులతో రష్యా పోరాడుచున్న సమయంలో అటు పడమటివైపున కూడా మిత్రసేనలు అత్యధిక సంఖ్యాకంగా వచ్చి శత్రువుతో యుద్ధం సాగింపవచ్చును. అందువల్ల రష్యాకు కొంత శత్రుపీడనము సకాలంలో తగ్గగలదు.

చైనాకు భారత విద్యార్థులు

పరిశోధన కార్యములకై 10 మంది పంపబడెదరు

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

ఇండోచైనా విజ్ఞాన వికాస ప్రణాళికననుసరించి చైనా విశ్వవిద్యాలయాల్లో పరిశోధన కార్యములు జరిపేందుకు 10 మంది భారతీయవిద్యార్థులను (అందు నలుగురు స్త్రీలు) చైనాకు పంపటానికి సర్ మారిసుగ్వయరు జాన్ సార్జెంటుగార్లు గల పెక్షక్ బోర్డు నిశ్చయించినది. చైనానుండి కూడ 10 మంది చీనావిద్యార్థులు భారతదేశానికి యీ నెలాఖరులోగా యిట్టి ఉద్దేశ్యముతోనే రానున్నారు.

అమెరికా, ఆస్ట్రేలియాల నుంచి ధాన్యాలు

తెప్పించాలని బెంగాలురాష్ట్ర హిందూమహాసభ విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 17:—

డాక్టరు శ్యాంప్రసాదు ముఖర్జీగారి అధ్యక్షతను బెంగాలురాష్ట్ర హిందూమహాసభ నిర్వాహకసంఘకమిటీ సమావేశమై యీ క్రింది రీతిగా తీర్మానము చేసెను:—

ఇండియాకు అమెరికా, ఆస్ట్రేలియాల నుంచిన్నీ అవసరమైతే రెడ్‌క్రాసు సంఘం వారిద్వారా బర్మానుంచిన్నీ ఆహారధాన్యములను బ్రిటిషు గవర్నమెంటువారు తెప్పించి సప్లయి చేయవలెను.

బెంగాలురాష్ట్రములో ప్రజలు తిండిలేక కుమ్మించి నడివీధులలోనే మరణిస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వమువారు సక్రమంగా ఆహార పదార్థములను విభజించి సప్లయి చేయుటలేదని యిందువల్ల విదితమవుచున్నది.

ఆశ్వయుజమాసంలో రాబోయే పంట ధాన్యం యావత్తు గవర్నమెంటువారే కొనదలంచియున్నారు కాని, ప్రజలకు కావలసిన ఆహారవస్తు సామగ్రి లన్నింటిని ప్రభుత్వమువారే సప్లయి చేయుటకు జవాబుదారీ వహించుటలేదు. ప్రజావసరములను గమనించకుండా గవర్నమెంటువారే సరకులను కొనుచుండుటవల్ల చాలా విషాదపరిస్థితి లేర్పడుచున్నవి.

రోంనుంచి అక్షసేనల ఉపసంహరణ

లండను, ఆగస్టు 17:—

బుడాపెస్టు రేడియోకథనం:— ఆదివారం, సోమవారం రోంలోని అక్షసేన ఖాళీచేసి వెళ్లెను. ఇటాలియన్ యుద్ధశాఖవారి పరికరములుగూడా మార్చబడెనని బెర్నునుంచి వార్త వచ్చినది.

శత్రునగరాలపై భీషణ విమానదాడులు

మిలానునగరవాసులు పారిపోతున్నారు

లండను, ఆగస్టు 17:—

నిన్నరాత్రి మిత్రవిమానాలు ఇటలీపై దాడి జెడలెనని అధికార రీత్యా ప్రకటింపబడెను.

రోముమీద పగటిపూట జరిగినదాడికి తరువాత నిన్నరాత్రి ఇటలీపై జరిగినదాడి పరుసగ మూడోదాడి. ఇప్పటికి 18 మారులు దాడులకు గురియైన మిలానుపై శని ఆదివారములరాత్రులకూడా బాంబులు వేయబడెను. శనివారంరాత్రి ప్రారంభమైన మంటలు ఆదివారంకూడా మండుచుండెను.

మిలాను ప్రజలు వేలకువేలుగ నగరము వదిలి పారిపోతున్నారు.

నిన్నరాత్రి బాంబరువిమానాలు ట్యూరిన్‌పై దెబ్బతీసెను. బాంబులు లక్ష్యాలకు సూటిగా తగిలినట్లు సమాచారం తెలుస్తున్నది.

నిన్న ఇటలీవిమానాశ్రయములపై అమెరికను విమానాలు గావించిన దాడుల ఫలితముగా 48 అక్షపోరాటవిమానాలను నాశనమొనర్చినట్లుఅధికారరీత్యాప్రకటింపబడెను.

జర్మనీపై దాడి

లండను, ఆగస్టు 17:—

అమెరికను గాలికోట విమానాలు మంచి ఫలితములతో జర్మనీలో సీల్వాన్ ఫ్యాక్టరీపై దాడి గావించినట్లు తెలుపబడుచున్నది. రెగ్గన్సబర్గులో మెసర్శిట్టు విమానోత్పత్తి ఫ్యాక్టరీ తీవ్రముగా పాడైనట్లు ఛాయాచిత్రాలు తెలుపుచున్నవి.

ఫ్రాన్సు దక్షిణకోస్తా పట్టణాలపై బాంబులు

లండన్, ఆగస్టు 17:—

మిత్రవిమానాలు నేడు ప్యారిస్ ఏరియాను దాడి గావించెనని జర్మనురేడియో ప్రకటించెను.

పెద్ద బాంబరు విమానాలు ఇస్ట్రెలిటూజ్, మార్సెయిల్సుకు యీశాన్యమున గల సాలాన్సులందలి విమానాశ్రయాల తీవ్రముగా బాంబుచేసెను.

బ్రిటిషు అమెరికను బాంబర్లు యీవాళ మధ్యాహ్నం ఫ్రాన్సు దక్షిణకోస్తాను సమీపించి ఒక పెద్దపట్టణం సమీపమున బాంబులు పడవేసెనని విషీ రేడియో యీ రాత్రి చెల్లడించెను.

ప్రాన్సువై దాడి

పోరాటవిమానాలు ఫ్రాన్సులో ఒక శత్రుబాంబరును నాశనమొనర్చి రైల్వేలను విమానాశ్రయాలను బాంబుచేసెను. 5 బాంబర్లు కన్పించలేదు.

ఇటలీ మంత్రివర్గ సమావేశం

జూరిక్, ఆగస్టు 17:—

గతరాత్రి మార్షల్ బొడాగ్లియో తన మంత్రివర్గాన్ని పిలిచాడు. మిలాన్‌నుంచి పారిపోయే జనక్షోభ వర్ణించతరముగాదు.

కోర్టులో హాజరుపరచాలె

నిర్బంధింపబడిన యువకునిగూర్చి

బొంబయి హైకోర్టు ఉత్తరువు

బొంబాయి, ఆగస్టు 17:—

సదాశివ అనునతడు పూనాలో గత డిసెంబరుమాసంలో అరెస్టుచేయబడెను.

ఇండియా రక్షణనిబంధనల ప్రకారము అతడు అరెస్టుచేయబడినట్లుగా అతనిపై వారంటు ఏమిన్నీ జారీచేయబడలేదు. అతనియొక్క కేసు విచారణయనువరకు జెయిలులో ఉంచబడవలెనని మేజస్ట్రేటు ఎవరున్నూ ఉత్తరువుచేసియుండలేదు. అతడు ఇంతవరకు ఏమేజస్ట్రేటు ఎదుటనైనగాని హాజరుపరచబడలేదు.

గత డిసెంబరు మాసమునుండి నేటివరకు సదాశివయనునతడు జెయిలులోనే నిష్కారణంగా నిర్బంధంలో ఉంచబడియున్నాడనియు అతనివిషయంలో సక్రమన్యాయవిచారణ జరుపవలెననియు కోరుచు అతని తండ్రియగు శంకరదామోదరు బొంబాయి హైకోర్టులో పిటీషను దాఖలుచేసెను.

బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తియున్నూ న్యాయమూర్తి రాజాధ్యక్షగారును యీ పిటీషను విచారణ చేయుచున్నారు.

ఈ నెల 20 తేదీని సదరు ఖైదీని (సదాశివుని) హైకోర్టువారియెదుట హాజరుపరచవలసినదని హైకోర్టువారు ఉత్తరువు జారీచేసిరి. అతడు ఇంతకాలము న్నూ జెయిలులో (రిమాండులో) ఉంచబడవలెనని ఏమేజస్ట్రేటు ఉత్తరువులను జారీచేసెనో అట్టి ఉత్తరువులను, కేసు విచారణ వాయిదా వేయబడుతూ ఉండినట్లయితే అట్టి వాయిదాలు వేయబడినట్లుగా సూచించే వాయిదా ఉత్తరువు కాగితాలను, హైకోర్టు వారియెదుట దాఖలు చేయవలసినదని కూడ ఆర్డరు జారీచేసారు. జెయిలు అధికారికూడా ఒకవాగ్మూలమును వ్రాసి యివ్వవలసినదని ఉత్తరువు చేశారు. సదరు ఖైదీ ఎన్నిసార్లు జెయిలునుండి బయటకు తీసికొనిపోబడెనో ఎందుకొరకు తీసికొనిపోబడెనో ఆవాగ్మూలంలో వ్రాసియివ్వవలెననిన్యాయమూర్తులు కోరిరి.

ఈకేసు విషయంలో నిగూఢమైయున్న ముఖ్యాంశములను పై అధికారులకు తెలియజేయవలసినదిగా గవర్నమెంటు ప్లీడరుకు హైకోర్టు న్యాయమూర్తులు సూచించిరి.

ఖార్కావు యుద్ధం: హిట్లరు సేనలను గుప్పించుచున్నాడు

మాస్కో, ఆగస్టు 16:—

యుక్రేనులో రష్యనుసేనలు నలుప్రక్కల చుట్టుముట్టుటవల్ల బిగియుచున్న ఉరిత్రాటినుండి తప్పించి ఖార్కావు నగరమును ఏ విధంగానైన రక్షింపుకొనవలెనను గట్టి పట్టుదలతో హిట్లరు సేనలను గుప్పించుచున్నాడు.

అందువల్ల అచ్చటి యుద్ధము భీకర స్వరూపము దాల్చినది. 50 టాంకులతోను విమానములతోను జర్మను సైనికదళములు మాటిమాటికి తిరుగుదాడులు సలుపుచున్నవి.

జర్మనులు తమకుగల టాంకుబలములోను విమానబలములోను అత్యధిక భాగమును ఖార్కావురక్షణకుగాను పంపిన సంగతిని రాయిటరు ప్రత్యేక విలేఖరికూడ యెరుకపరచుచున్నాడు. ఖార్కావు విషయమై శత్రువు ఇంతపట్టుదల వహించుటకు ముఖ్యమయిన కారణము లేకపోలేదు. ఈ నగరము సోవియటు హస్తగతమయినచో, డాన్‌టెట్సు కాకససు క్రిమియాలలోగల 50 జర్మనుడివిజనులకు యెటుపారిపోవుటకును వీలులేకుండ దిగ్బంధన మేర్పడును. ఎడుటపడి భయంకరయుద్ధము సాగించుటలో రష్యనులు దిట్టలు కనుక ఇంతవరకు రష్యనులే పైచేయిగా నున్నారు.

రష్యను పురోగమనవేగం తగ్గినది

కాని ఖార్కావుకు నైరృతిగా పోల్టావానుండి వారు సాగించుపురోగమనము యొక్క వేగము క్రొత్త శత్రుసేనల అడ్డంకి మూలంగా కొంతవరకు మందగించినది. పూర్తిగా ఆగిపోలేదు.

శత్రుసేనలకు కలుసుచున్న నష్టము సామాన్యమైనదిగా తలపరారు. వారిసేన ఎక్కువగా వచ్చుచున్నకొలది యెక్కువగా నడియుచున్నది. సోవియటు విమానములు కూడ ఈనష్టమునకు కొంతవరకు కారణము.

బ్రియాన్స్కు ప్రదేశం

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కు నగరమునకు దక్షిణమున 12 మైళ్ల దూరమునగల నవల్యాకు సోవియటుసేన 18 మైళ్ల దూరము. ఇంకొకచోట నగరమునకు 15 మైళ్ల దూరము. బ్రియాన్స్కు ప్రదేశమునకును స్మాలెన్స్కుకును మధ్య రోస్లావల్ అను రైల్వేజంక్షను వంకకు రష్యనులు దారి తీసిరి.

స్మాలెన్స్కు రంగం

స్మాలెన్స్కు రంగంలో స్పాస్ డెమెన్స్కు ప్రదేశమున రెండు వేలమంది జర్మనులను చంపినమీదట చాలా శత్రుస్థానములు సోవియటు వశమయ్యెను. స్పాస్ డెమెన్స్కు పడమర జర్మనుటాంకు దళములు కేంద్రీకృతమై యున్నవి. ఈటాంకులలో కనీసము పెద్దసైజువియగు పైగరుటాంకులు. ఒకచోటినుండి ఒకచోటికి సులభముగా జరుపుటకు వీలగు ఫిరంగులుగూడ శత్రువు కిచ్చట విశేషముగా గలవు.

క్రొత్తచోట్ల రష్యను సంరంభము

యూక్రేనులో ఖార్కావుకు ఆగ్నేయమున ఇజియుమువద్దను, స్మాలెన్స్కు రంగమున బియాబ్మాకు దక్షిణమునను ఉత్తరమునను, బియాలీవద్దను, లెనిన్‌గ్రాడు రంగమున లడోగా సరస్సువద్దను రష్యను సైనిక సంరంభము వ్యక్తమైనదని జర్మను ప్రకటన తుదువుచున్నది.

పోర్చుగలుకు ఇటాలియన్ అధికారి రాక

లిస్బన్, ఆగస్టు 17:—

పోర్చుగలుకు వచ్చునని అనుకొనుచున్న ఇటాలియను ప్రతినిధివర్గం పోర్చుగలుకు వచ్చినది. ప్రతినిధివర్గనాయకులు డాక్టరు ఆర్మండో గారు.

ఆంధ్రరాష్ట్రం-అనీగారి నలహా

బెజవాడలో అనీగారికి స్వాగతం

బెజవాడ, ఆగస్టు 18:—

సింహళానికి వెళుతూవున్న ఎం. ఎస్ అనీగారు యెక్కిన రైలుయు యీవాళ బొద్దున్న బెజవాడ రైలుస్టేషనులో ఆగగానే బెజవాడలో నాయకులున్న ప్రజలున్న అనీగారికి ఘనతమైన స్వాగతి ఇచ్చిరి. అనీగారు సంస్కృతంలో కృతజ్ఞతను తెలిపారు.

ఆంధ్రరాష్ట్రమును సరించి సవాయం చేయమని కొందరు అనీగారి నడిగారు. ఆంధ్రులు వోరిమిని పూనవలెననియు యుక్తకాలం వచ్చినప్పుడు శక్తివంచనలేకుండా సహాయం చేస్తానని అనీగారు చెప్పారు.

తాను చిమూరు వెళ్లివస్తున్నాననిన్నీ ఆచార్య భన్సాలీగారు ఖులాసాగా వున్నారనిన్నీకూడా అనీగారు చెప్పారు.

బర్మామీద అమెరికా విమానాల దాడి

సెగెయింగ్ రైల్వేస్టేషనుకు బాంబు దెబ్బలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17:—

10 వ అమెరికను వైమానిక దళమునకు చెందిన (బి) 25 మధ్యరకం బాంబర్లు ఆగస్టు 16 వ తేదీన మధ్యబర్మాలో అనేకలక్ష్యాలను బాంబుచేసెను. సెగెయింగ్ రైల్వేస్టేషనుకు రైలుబండ్లకు బాంబుల దెబ్బలు తగిలి నష్టమేర్పడెను. రైల్వేసమీపమున ఒక పెద్ద భవనములో స్ఫోటనసంభవించెను కరులలో అనేక చిన్నపడవలపైకూడా దెబ్బ తీయబడెను. అలానులో గిడ్డంగులు మిల్లు, వాటంగ్‌లో రైల్వేబండ్లు బాంబులకు గురియైనవి. అన్నివిమానాలు భద్రముగా తిరిగి వచ్చెను. (అ. ప్రె.)

180 యేండ్ల వృద్ధ పితామహుడు

భోపాలులో చనిపోయెను

నాగపూరు, ఆగస్టు 17:—

ఇండియాలో వృద్ధ పితామహుడని ఎంచబడిన సిదిక్ పస్తాద్ అను 180 యేండ్ల ముసిభోపాలులో గత శనివారం మరణించెను మధ్యరాష్ట్రమున 1931 సంవత్సరంలో తీసిన జనాభా వివరాలలో అతనిగూర్చి కొంత వివరము కలదు.

నార్వే సైనికాధికారులు

స్వీడెనుకు పారిపోవుచున్నారు

స్టాకుహోం, ఆగస్టు 17:—

నార్వే దేశీయులను సైనికాధికారులు 1500 మంది గలరు. వారిలో కొలదివందల మందిని మాత్రమే జర్మనులు పట్టుకొనిరి. మిగతవారు స్వీడెనుకు పారిపోవుటకు యత్నించుచున్నారు.

అటువంటి లావణ్యాన్ని కాపాడుకొనుటకు

రోమ కూపాలలోకూడ శుభ్రపర్చు పియర్సు సబ్బుతో చర్మంయొక్క సహజ సౌందర్యాన్ని కాపాడుకొనవచ్చును. పియర్సుయొక్క నురుగునకు, రోమ కూపాలలో చొచ్చుకొని, అందలి కల్మషాన్ని తొలగించే శక్తిగలదు. అందులోకలిసిన గ్లిసరిన్ మీ శరీరాన్ని మిసమిసలాడునట్లుచేసి మెత్తగానుండును. పియర్సుతో తోముకొన్నతర్వాత గాని, చర్మానికి శక్తినిచ్చు దానియొక్క సుఖాన్ని తెలుసుకోజాలరు. అది మీకు మనోహరమను ఆహ్లాదకరమైన సుగంధాన్ని ప్రసరింపజేయును.

పియర్సు సబ్బు

Pears Soap

TG. 30-168 A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND

ప్రకటన

నుల్లవల్లేరులో మా ఆంధ్రదిన,సచిత్రవార, భారతీపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు 18-8-43 నుండి శ్రీ ముంజులూరి సత్యనారాయణమూర్తిగారి స్థానే శ్రీ కనకమేడల వెంకటసుందరంగారిని మా న్యూస్ వెండరుగా నియమించినాము పిడనకు మాత్రం ఇంకను శ్రీ సత్యనారాయణమూర్తిగారే మా న్యూస్ వెండరుగా నుందురు.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

టెండర్లు

వంటచెరుకును సరఫరాచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆఖరు తేది 25-8-43. నెలకు దాదాపు 1500 టన్నులు కావలెను. వివరాలకు, మద్రాసు హోటల్సు ఆసోసియేషన్, 289, వైనాబజారు రోడ్డు, మద్రాసు.

ప్రకటన

మావద్ద శ్రీ కుసుమహరనాథ్ మరియు శాయిబాబా పుస్తకములు డాలర్లు టిన్ను లాకెట్లు పటములు విగ్రహములు వగయిరాలు అమ్మబడును.

సకలా నాగేశ్వరరావు,
ప్రొప్రయిటరు, శ్రీ కనుమహార స్టోర్సు, గుంటూరు.

కావలెను

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచివూలు, గడియారాలు వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, గుమాస్తాలు, ఆర్డరుసైజుల ఇనస్పెక్టర్లు కావలెను. మరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2 85)

FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

ప్రకటన

నూరవనంబరునూలులో జరీభుగడి పీరలు, కలరువారి, కరకరాలుతో 3 అం॥ నుంచి 6 అం॥ వెడల్పు నవిన బార్డర్లు గలవి 5 గజ నుంచి 6, 7 గజల పొడవు గల చీరలు గ్యారంటీ రంగులతో కజం రు. 2-4-0 మొదలు రు. 3-8-0 లో గలవు. డిటో బిల్కు, జరీ బార్డర్లు గజం రు. 3-8-0 మొదలు రు. 6-0-0 వరకు గలవు. వెడఫాం పరీక్షించి చూసిన.

. . . శ్రీ. లింగిశెట్టి,
జవళి వ్యాపారి కోయంబత్తూరు.
C. Lingi Chetty,

కడుపునొప్పివల్లరాత్రులునిద్రవుండదు

పగలు మీరు తిన్నభోజనం రాత్రులందు అన్నంగా మారును. ఆ అన్నం, మీ శరీరాన్ని పాడుచేసి, నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. పనకోయేముందు కొద్దిగా బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia దూర్చండి, చిల్లులుగాని పుచ్చుకానండి. మీకు మంచినిద్ర పట్టుతుంది. ఎందుకంటే బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia అన్నాన్ని బాగాట్టి, బాధను నివారిస్తుంది. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia మీకిబిస్కు లందరివద్దనూ, లేక బజారు వర్తకుల వద్దను దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

నెం. 809. V.

రమణవిలాసిని పట్టికా

వీర్యమును గట్టిపరచి, ధారణశక్తిని వృద్ధిచేసి సంభోగములో తృప్తి కొందించు పరమఔషధం. వెల 1/- మదనమంజరీ ఫార్మసి, 184 చైనాబజారు, మద్రాసు.
దొరలు:—దనలక్ష్మి అండ్ కో.
అనంతపురము:—కె. సాంబయ్య, బార్డిపేట.
అనకాపల్లి:—కే. యం. బ్లూర్సు,
కాకినాడ: లక్ష్మీనారాయణ అండ్ కో, సెయివీధి.

"లివరైన్"
పిల్లల కడుపులో బలప్రదాత

గంటలపంచాంగం

స్వభాను నం॥ శ్రావణ బ॥ చవితి 1943 సం॥ ఆగస్టు 19 గురువారం

గు॥ చ సా 6-1 ఉ భా ఉ 12-3 వర్జ్యం రా 11-38 ల 1-11 కు.

బు॥ పంచమి ఆగస్టు 20 శుక్రవారం

శు॥ పం సా 4-35 రేప ఉ 11-15 వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ శ్రావణ బ॥ తృతీయ బుధవారము

సత్యసమ్మతమా?

సరిహద్దురాష్ట్రంలో ముస్లింలీగు మంత్రివర్గం స్థాపించగలిగినంత మాత్రాన కాంగ్రెసుబలం క్షీణించిందని గాని, పాకిస్థాన వాదానికి పలుకుబడి హెచ్చిందని గాని తలంచడం పొరబాటు. ఈమధ్య జరిగిన ఉపఎన్నికలలో లీగు అభ్యర్థులు విజయం గాంచినమాట నిశ్చయమే. కాని, ఎల్లాంటి పరిస్థితుల్లో ఈ విజయం సమకూరింది? ఎంతవర కీవిజయంసత్యసమ్మతమూ, నీతివంతమూ అయింది? ముస్లింలీగు యొక్క స్వతస్సిద్ధమైన బలానికి ఇది నిదర్శనమా, లేక బ్రిటిషు ప్రభుత్వమూ ముస్లింలీగుల అపవిత్ర సంయోగానికి దృష్టాంతమా?

కాంగ్రెసునూ, గాంధిమహాత్ముణ్ని కారాగారంలో బంధించింది మొదలు ప్రభుత్వంవారు కాంగ్రెసు రాష్ట్రాల్లో కాంగ్రెసేతర మంత్రివర్గాలను సృష్టించడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. ఉత్కళ రాష్ట్రంలో గవర్నరుయొక్క సహాయమే లేకుంటే కలలోనైనా కాంగ్రెసేతరులు మంత్రులయ్యే అవకాశం లేకపోను. ఉత్కళరాష్ట్ర శాసనసభలోని కాంగ్రెసు సభ్యులను అనేకమందిని విత్రోతుకంగా కారాగృహాల్లో బంధించటంవల్లనే పర్లాకిమిడి మంత్రివర్గమీనాడు సజీవమై ప్రభుత్వం చలాయించగలుగుతున్నది. కాంగ్రెసువారు మంత్రులుగా వుండి పదవీ పరిత్యాగంచేసిన కాంగ్రెసు రాష్ట్రాల్లో నేగాదు, కాంగ్రెసు పలుకుబడికి కొంత కొంత లోబడ్డ ముస్లింరాష్ట్రాల్లో కూడా ప్రభుత్వంవారి భేదోపాయాన్ని ప్రయోగించకుండా విడిచిపెట్టలేదు. సింధులో అల్లాబక్షు బర్తరఫూ, బెంగాలులో ఫజ్లుల్ హక్కు పతనమూ ప్రభుత్వంవారి ఈ భేదోపాయానికి ప్రత్యక్షప్రమాణాలు. తామవలంబించిన విధానం ప్రజాస్వామ్య సూత్రాలకు విహితమో, విరుద్ధమో ప్రభుత్వంవారు గణనచెయ్యలేదు. తాము పాల్పడ్డ పని సభ్యమో అసభ్యమో అధికారులు గుర్తించలేదు. కార్యవాదంవల్లగాని, ఖడ్గవాదంవల్లగాని కాంగ్రెసును కూలద్రోసి, తత్ప్రతీకూల పక్షాలను తెరపై కెక్కించటానికి సిద్ధపడ్డారు.

సరిహద్దు రాష్ట్రమంత్రి వర్గ నిర్మాణంలో కూడా ప్రభుత్వంవారు సరిగ్గా ఇదే పద్ధతి అనుసరించారని వేరే చెప్పవలసిన పనిలేదు. ముసల్మానులు అత్యధికసంఖ్యాకులై వున్నప్పటికీ సరిహద్దు రాష్ట్రం మొదటినుంచీ కాంగ్రెసుకు పట్టుకొమ్మగా వుంటూవచ్చింది. భారత ముసల్మానులు యావన్మందీ కాంగ్రెసుకు ప్రతికూలురని జిన్నాగారు ప్రారంభించిన, ప్రభుత్వంవారు వంతబాడిన పాటకు సరిహద్దు రాష్ట్రం గొప్ప ప్రతిబంధకమైంది. అందుచేత ప్రభుత్వులకూ కన్నెర్రగా వుండే ఈ నిరోధాన్ని తొలిగించటానికి ముస్లింలీగూ ప్రభుత్వమూ ఏకమైనారు. సరిహద్దుగాంధి అనబడు ఖాన్ అబ్దుల్ గఫూరుఖానుగారి కారాగారవాసమూ, రెడ్‌షర్టు సేవాదళ నిషేధమూ, పదిమంది కాంగ్రెసు ఎసెంబ్లీసభ్యులని నిర్బంధమూ, వీటన్నిటినీ తమ కనుకూలమైన అవకాశాలుగా సమకూర్చుకున్నారు. చివరకు గఫూర్ ఖాన్ గారి ఆరోగ్యం క్షీణించినప్పటికి కూడా వారిని విడుదలచేయటానికి ప్రభుత్వంవారు నసేనురా అన్నారు. ఇన్ని నిరోధాలవల్ల ఉపయెన్నికలలో కాంగ్రెసు జయించకపోవడంలో ఆశ్చర్య మేమీలేదు. కాంగ్రెసునాయకులు నిర్బంధంలో లేనట్లయితే ఫలితం ఈ విధంగా వుండకపొయ్యేదని 'సైమ్సు ఆఫ్ ఇండియా' వంటి ఆంగ్లో హైందవ పత్రికే అభిప్రాయం వెలిబుచ్చింది.

ఉపయెన్నికలలో లీగు సక్రమంగా గెలిచిందనే అనుకుందాం; అసెంబ్లీ సమావేశానికి ఖైదులో వున్న కాంగ్రెసు సభ్యులను హాజరుపెట్టించవలసిందని డాక్టరు ఖాన్ సాహేబుగారు కోరిన కోర్కెను సరిహద్దురాష్ట్ర గవర్నరు నిరాకరించడంలో నిజోద్దేశమేమిటి? నిన్నటిదినం డా. ఖాన్‌సాహేబుగారు చేసిన ప్రకటనను బట్టి 49 మంది సభ్యులు గల ఎసెంబ్లీలో ప్రస్తుతం మంత్రివర్గంతరపున 23 రు, జైలులో వున్న పదిమందితో సహా ప్రతికూల వర్గంలో 26 రు సభ్యులున్నారు. ఖైదుచేయబడిన పదిమంది సభ్యులూ ఎసెంబ్లీకి హాజరైనట్టయితే ముస్లింలీగుమంత్రివర్గ ఒక్కక్షణమైనా మనలేదు. నైతికంగా కాంగ్రెసుకు గల ఈ బలాధిక్యతను ప్రభుత్వంవారెంత మభ్యపెట్టినా, యావత్ప్రపంచమూ గుర్తించకపోలేదు. వాస్తవంగా తమకు బలమున్నదని యెంచినట్టయితే లీగు మంత్రులు కాంగ్రెసుసభ్యుల విడుదలను కోరివుండవలసింది. ప్రభుత్వమూ, లీగు మంత్రివర్గమూ ప్రదర్శించిన సంకుచితదృష్టిని సభ్యజనులు యావన్మందీ గర్హించి తీరుతారు.

క్షామనివారణ విచారణ సంఘము

బళ్లారి చేరెను

బళ్లారి, ఆగస్టు 18:—

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి నాయకత్వాన ఆంధ్రమహాసభ క్షామనివారణ విచారణ సంఘమువారు నిన్న నిచ్చటకు విచ్చేసిరి. రైల్వే స్టేషనువద్ద వారికి ఘనమగు స్వాగత మివ్వబడెను.

సాయంత్రం సాంబమూర్తి మైదానంలో జరిగిన సభలో శ్రీ రామచంద్రారెడ్డిగారు క్షామనివారణసంఘమువారు తలపెట్టిన కృషిని క్షామనివారణమార్గములను వివరించిరి. శ్రీ చెరుకువాడ నరసింహంపంతులు, శ్రీవిస్నేటి సత్యనారాయణగారలు సర్కారు ఆంధ్రుల సౌహార్దమును స్వీకరించి కలసి యుండుటవల్ల ఉభయులకు మేలు కలుగుననిరి. సంచారసంఘమువారు కలెక్టరునూ, క్షామ నివారణ కేంద్రములను చూచి రేపు ఆదోని వెడుతున్నారు.

వెనుగొండలో పంటల కోతకు నియమాలు

మదరాసు, ఆగస్టు 18:—

వెనుగొండతాలూకాలోని గ్రామములందు రయితులు గ్రామోద్యోగుల అనుమతి పొందనిది పంటలు కోయరాదని సబుడివిజనల మేజస్ట్రేటు ఉత్తరవు చాటింపుచేసినట్లు వార్తలు వచ్చినవి. ఆ విషయమయి యుచిత ప్రభుత్వాధికారవర్గములందు విచారింపగ, ఉత్తరవు ఆరీతిగా లేదనియు, కోతలు నిరోధింపబడలేదనియు, అధికారులకు తెలియజేయమన్నారే గాని అనుమతి పొందాలని ఉత్తరవు చేయలేదనియు, తెలియవచ్చినది.

సరిహద్దు అసెంబ్లీ:

నిర్బంధింపబడిన సభ్యులను వదలవలెను

అంతవరకు అసెంబ్లీసభలో కాంగ్రెసువారు పాల్గొనరు

డా॥ ఖానుసాహెబు ప్రకటన

పెషావరు, ఆగస్టు 17:—

సరిహద్దురాష్ట్రం అసెంబ్లీసమావేశం ఈ నాళ జరిగింది. ప్రతికూలపక్షాలకు చేరిన కాంగ్రెసు హిందూ స్వతంత్రపార్టీలవారు రేపరుకు యీసభకు వెళ్లగూడదని నిశ్చయించినందున వీరిస్థానాలన్నీ ఖాళీగా వుండెను.

అధ్యక్షుని ఎన్నిక

సర్దారు బహాదరు ముస్లింలీగు సభ్యుడైన ఖానుగారిని అసెంబ్లీకి అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. ఈరీతిగా బడ్జెటుసెషను యీనాళ ప్రారంభమైనది. మంత్రివర్గ పక్షానికి చేరినవారు 23 మంది సభ్యులు నేటిసభకు వచ్చారు.

1943-44 సంవత్సరానికి ఆదాయ వ్యయముల అంచనాలను (బడ్జెటు ఎస్టిమేట్సు) ఆర్థికమంత్రి సర్దారు అబ్దురు రాబుఖాను నిస్తరీగారు సభలో ప్రవేశపెట్టారు.

డా॥ ఖానుసాహెబు ప్రకటన

ఈ బడ్జెటు సభలకు పేటికిన్నీ కూడా తాము రాగూడదని ప్రతికూలపక్షానికి చేరిన అన్నిపార్టీలవారున్ను కలసి నిశ్చయించడమును గురించి డాక్టరు ఖానుసాహెబుగారు వక స్టేటుమెంటును అసెంబ్లీ అధ్యక్షునకు పంపారు. దానిలో యీలాగు వున్నది.

"అసెంబ్లీ సభ్యులలో 10 మంది యిప్పుడు చెరసాలలో వున్నారు. అసెంబ్లీ సమను నిమిత్తము వీరినందరినీ వదలివేయవలెను. లేదా వీరిని పెరోలు మీదనైనా వదలవలెనని." యీ నెల 13 వ తేదీని గవర్నరుకు తంతివార్త పంపబడెను. డా. ఖానుసాహెబుగారు నిన్న గవర్నరుతో స్వయంగా మాట్లాడారు. ఈ సమను పూర్తి అయ్యేవరకున్ను తన పార్టీవారిని పెరోలుమీద వదలడం మిక్కిలి అవసరమే. వారిని వదలకపోతే ప్రస్తుతం యీ సమన సభలలో పాలుగొనకపోవడం వక్కటే తనకు కర్తవ్యమవుతుందని వీరు గవర్నరుతో చెప్పారు.

జేళ్లయొక్క ఆజ్ఞానుసారము 1939 నవంబరులో సరిహద్దు రాష్ట్రంలో ప్రతికూలపక్షంవారు అవష్టంభనమును కలుగజేశారు. రాష్ట్రంలో మూడున్నరవత్సరాలపాటు రాజ్యాంగవిధానము పక్షాన్నిడు చేయబడెను. మంత్రివర్గమును ఏర్పరుచుటలో తనకుసహాయము చేయవలెనని సర్దారు అవురంగ జెబుఖానుగారిని 1943 మే నెల 10 వ తేదీన గవర్నరు కోరాడు. ఆ తేదీని అసెంబ్లీలో మంత్రులపక్షంవారు 19మందిన్ని ప్రతికూలపక్షంవారు 28 మందిన్నీ వున్నారు. ఇంకా 8 మంది సభ్యులను ఎన్నుకోవలసివుండెను. ఎన్నికల ఫలితంగ తదితర కారణాలవల్లను ప్రస్తుతం ప్రభుత్వపక్షంవారి సంఖ్య 20 నుంచి 25 కు హెచ్చింది. ఇప్పుడు ప్రభుత్వపక్షంవారిలో ఖానుసాహెబు అసరుజాను, అబ్దులు రషీదు ఖానుగార్లు ఆ పార్టీని వదిలేసి ప్రతికూలపక్షంలో చేరారు. అందువల్ల యిప్పుడు అసెంబ్లీలో ప్రభుత్వపక్షంవారు 23 మందిన్నీ ప్రతికూలపక్షంవారు 26 మందిన్నీ వున్నారు. వీరిలో ప్రతికూలపక్షానికి చేరినవారు 10 మంది చెరసాలలలో వున్నారు 500 గజాల విస్తీర్ణం గల అసెంబ్లీ ఛేంబరు సరిహద్దులలోపల డిప్యూటీ కమిషనరు శ్రీ. ప్రా. కోడు 144 వ సెక్షనును అమలులో పెట్టాడు. అసెంబ్లీ ఛేంబరు ఆవరణలోపలను వెలపలను చాలామంది పోలీసువారిని కావలివుంచారు.

వైస్రాయి దంపతులు

మదరాసు రాక

మదరాసు, ఆగస్టు 18:—

వైస్రాయిదంపతులు నేడు సాయంకాలం మదరాసు రానున్నారు. ఈ వూరులో మూడురోజు లుండి, ప్రభుత్వమందిరమున, కాష్మపాలిటనక్లబులోను విందు లారగింతురు. గురువారం సివిలు డిఫెన్సు సర్వీసుల ప్రదర్శనం చూతురు. వైస్రాయి సతికి స్త్రీలవిందు యేర్పాటు చేయబడినది. వీరు శుక్రవారం మదరాసు విడిచిపోవుదురు.

రాకపోకలు

డబ్ల్యూ. హెచ్. పూబర్టు ఐ. సి. ఎస్. గారు పోస్టు టెలిగ్రాఫుల డైరెక్టరు జనరలు నాగపూరునుండి నిన్న సాయంత్రం చెన్నపురికి వచ్చిరి.

డా॥ పి. వరదరాజులునాయుడుగారు నిన్న సాయంకాలము నాగపూరుకు వెళ్లిరి.

నగరంలో బియ్యము రేషనింగు

సరకు నిలవలెక్కలు తెలపాలి

మదరాసు, ఆగస్టు 17:—

మదరాసు రేషనింగు ఆఫీసరుకి (5-6 శ్రీరామబిల్డింగ్సు వుంటుంటోడు మదరాసు) ఆగస్టునెల 24 వ తేదీ లోగా మదరాసు నివాసులు తమ వద్దనున్న బియ్యము 10 మణుగులకు (1 మణుగు = 82 2/7 పౌనులు) ఎక్కువ వున్నచో ఎంతసరకుందో తెలియజేయాలని, సివిలు సప్లయిసు కమిషనరు ఉత్తరువు చేసిరి. ఆగస్టు నెల 17 వ తేదీన సరిగా నెంత సరకు స్వంతాధికారమున గాని, యితరులతో కలసిగాని యున్నదో తెలుపవలెను. దంపుడు కుట్టాలోనున్న సరకుగూడ తెలియజేయాలి. ఏగిడ్డంగిలో నుందో వివరం చెప్పాలి. అది ఎందరిపరంగా, ఎందరిపమిట్టి అస్థిగా నున్నదో వారందరి పేర్లు పై విలాసమునకు తెలియజేయాలి.

7 సర్కిల్సు

రేషనింగుకొరకు మదరాసు నగరమంతా 7 సర్కిల్సుగా విభజింపబడింది ఏడింటికి ఏర్గురు అసిస్టెంటు రేషనింగు ఆఫీసరులు అధికారులుగ నుందురు. ఆసర్కిల్సు వాటిలో చేరిన కార్యాలయం వుండుచోటు యీ దిగువ పేర్కొనబడినవి:—

1. రాయపురము, తండియారుపేట, చాకలిపేట - 233-234 - తిరువత్యూరు హైరోడు.
2. జార్జిటవును, పార్కుటవును, ప్రాతతాలుకాఫీసు, ప్రాత హైకోర్టు భవనాలు ఫస్టులైను లీచి.
3. పెరంబూరు ఉత్తర మూలై నెం 4 కుప్పరోడు పెరంబూరు.
4. చూళై దక్షిణము, కీల్పాకు, పెరియమెట్టి, వెపేరీ-46 పరశువాకము హైరోడు.
5. చింతాద్రిపేట, ఎగ్మూరు, నుంగంబాకం. - 2/57 పూనమల్లి హైరోడు, ఎగ్మూరు.
6. చిపాకు, ట్రిప్లికేను, రాయపేట - శ్రీరామబిల్డింగ్సు, మౌంటురోడు.
(7) మైలాపూరు, మాంబళం, తేనంపేట, కృష్ణంపేటసీతాబిలాస్ 2/93 రాయపేట హైరోడు, లజమూల.

నగరరేషనింగు ఆఫీసరు కార్యాలయం మౌంటురోడులో నెం. 5,6 శ్రీరామబిల్డింగ్సులో గలదు.

ఉద్యోగుల మార్పు

పి. వెంకట్రామయ్యగారు, ఫిషరీస్ఫరలు కమిష్టు కోయంబత్తూరు వ్యవసాయకళాశాల ప్రిన్సిపాలుగా (యితర పనులు లేకుండా) ఉపయోగింపబడిరి. హెచ్. శివరావుగారు అసిస్టెంటు ఎగ్రికల్చరు కమిష్టు వారి స్థానే నియమింపబడిరి.

రా॥ బి॥ వి. రామనాథయ్యరుగారు వ్యవసాయశాఖ డిప్టి డైరెక్టరుగను నియమింపబడిరి.

ఆర్. కోటీశ్వరరావునాయుడుగారు మదరాసు 6 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుగ నియమింపబడిరి.

సి. శ్రీరాములు, వై. వి. రామసుబ్బను, పి. ఉమామహేశ్వరరావు, ఎ. సుబ్బయ్యగార్లు సూపరవైజర్లు అసిస్టెంటు ఇంజనీర్లుగ నియమింపబడిరి.

ఆర్. పద్మనాభనాయుడుగారు అనంతపురం ట్రెజరీ డిస్ట్రికలక్టరుగను, టి. కె సుందరరాజవల్యారు చంగల్పటు డిస్ట్రికలక్టరుగను, జి. రాజరత్నానాయుడుగారు ప. గోదావరి డిస్ట్రికలక్టరుగను మార్చబడిరి

టి. కె. బాలాజిరావుగారు, కోయంబత్తూరులో అసిస్టెంటు పాడి స్పెషలిస్టుగ నియమింపబడిరి.

వెరోలువై కమలాదేవిగారి విడుదల

శ్రీమతి కమలాదేవిగారు, అనారోగ్యంగానున్నందున వేలూరు స్త్రీలజెయిలునుండి ఒకనెల పెరోలుపై విడుదలచేయబడిరి ఈమె 7 నెలలనుండి జెయిలులో డిటెన్యూగా నుండి 26 పౌనులు తగ్గి రక్తపు పోటుచే బాధపడుచున్నది. ఆమె వెంటనే బొంబాయికి పోయినది.

బళ్లారి బియ్యంపంపకం సందర్భంలో అల్లరి

ఆగస్టు 18:—

బళ్లారి బుధవారప్పేటలో గ్రెయిను డిపోలో సమ్మర్దము హెచ్చుగా నుండినందున పోలీసులు చెయ్యి చేసుకొనిన సందర్భమున ఒక కానిస్టేబిల్‌వల్ల నుంకులమ్మ అను నామెకు బలమగు గాయములు తగిలెను. ఆమెభర్త అగు మారిగానికి ఈవిషయం తెలిసి అతడు మరికొందరితో గ్రెయిన్ డిపోవద్ద హ్యాట్సాప్‌పై నున్న పోలీసులను, సివిల్ గార్డులను కొట్టెను. వీరు అందరూ పారి అయినారు. సుంకులమ్మ ఆసుపత్రిలో చికిత్స నందుచున్నది.

మోటారు ప్రమాదం

నంద్యాల కర్నూలు మధ్య తిరుగు మోటారుబస్సు తంబరాజుపల్లి కనుమవద్ద నిన్న బోల్తాకొట్టెను. చాలమంది ప్రయాణీకులకు తీవ్రముగా గాయాలు తగిలెను. వారిలో కొందరు స్త్రీలు గూడా కలరు.

గాంధిని జిన్నా కలసుకుంటే

తప్పకుండ సమాధానం కలుగుతుంది

సి. రాజగోపాలచారిగారి ప్రసంగం

చెన్నపురి, ఆగస్టు 18:—

విషమ సమయంలో జిన్నా గాంధీజీ ఉత్తరాన్ని నిరాకరించి ఉండకపోతే భారతదేశంలో ఇప్పుడు నూత్నాధ్యాయం జరుగుతూ ఉండేది, ఇప్పటికైనా మించినది లేదు. క్రొత్త రాజప్రతినిధి వస్తున్నాడు ప్రభుత్వ విధానంలో మార్పువచ్చే ఆశకలదు. జిన్నాగారు గాంధిజీని కలుసుకుంటే తప్పక సమాధానం పరుచుకుంటుంది, అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం ప్రెసిడెన్సీ కళాశాల విద్యార్థి సంఘంలో మాట్లాడుతూ చెప్పారు. శ్రీ నటరాజన్‌గారు రసజ్ఞత వహించారు.

ఆహారసమస్య

సి. రాజగోపాలచారి తమ ఉపన్యాసంలో ఇట్లు చెప్పిరి:—

ఇవి యుద్ధంరోజులు. ప్రభుత్వాలకు ప్రజలకుగూడా వివేచనజ్ఞానం ఇంత అధ్వాన్నంగా ఎప్పుడూ నశించలేదు. మన రాష్ట్రప్రభుత్వంగాని కేంద్రప్రభుత్వంగాని ఇందుకు భిన్నం ఎల్లా అవుతారు? మనదేశంలో ఇప్పటిస్థితికి బాధ్యతఅంతా భారతప్రభుత్వానిదే. మన 'కూడు' వారిచేతుల్లో ఉంది. నేనిది అలంకారంగా చెప్పలేదు. వాస్తవమంతే. సర్ ఆర్థర్ హోప్‌గూడా ఏమీ చెయ్యలేదు. కొంతవరకూ రాష్ట్రప్రభుత్వాలుగూడా కారణమే. ఈ సమస్యను పరిష్కరించటంలో భారతప్రభుత్వం సహజంగా అసమర్థమైపోయింది. ఎంత తన్నుకున్నా అసమర్థత పొయ్యేదికాదు. దీన్ని పరిష్కరించలేకు కూడా. కారణం ప్రజాభిమానాన్ని చూరగొన్న ప్రభుత్వం గాకపోవటమే. దేశంలో ఆహారపదార్థాల ఉత్పత్తి కంట్రోలు సరఫరా వినిమయం నిరంకుశ ప్రభుత్వం నిర్వహించలేదు.

రాజకీయసమస్య

సాధారణంగా ఒకమహా యత్నంచేసి విఫలుడైనవాన్ని పెద్దనిస్పృహ ఆవరిస్తుంది. అయినప్పటికి జాలరివాడు చేపపడలేదని హతాశుడైపోక ఓపికతో క్రొత్త ఎరనువేస్తూ గాలంవేస్తే చేపగాలంలోకి చిక్కుతుంది. స్వాతంత్ర్యం కోసం మనం చేసే యత్నాల సందర్భము అంతే.

ఇప్పుడు బ్రిటిషువారి మనసులందు నెలకొన్న అనుమానాలను తొలగించటానికి అహింసామార్గమే శరణ్యం నేనిల్లా చెప్పటం మీకు హాస్యాస్పదంగావచ్చు. అయినా నేను కర్తవ్యాని నిరూపిస్తున్నాను బ్రిటిషువాళ్లకు విజయపరంపరలు వస్తున్నయ్. ఏతావతామిగిలింది? ప్రాచ్యరంగం జపానుతో ఈ సంరంభానికి ప్రధానపీఠం భారతదేశం అవాలి. దీనికి రాజకీయులు అడ్డురావచ్చునని నేనంటే, నేనానులు ఆక్షేపించవచ్చు. గాని నేను తెలపునది వాస్తవమైన విషయం. బ్రిటిషువారు ప్రాచ్యయుద్ధాన్ని త్వరలో ముగించదలచు కోలేదట్లుంది. ఎంతు చేతనంటే ఇది యెంతత్వరగా ముగిసే అంత త్వరగా భారతమనోరథాన్ని ఈడేర్చవలసి వస్తుందాయె. అందుకోసమే వారు ఆలసిస్తున్నారు బర్మా యుద్ధాన్ని. రేపు మాపని వాయిదా వెయ్యటంవల్ల ప్రమాదాలు హెచ్చుగా ఉన్నయ్ యుద్ధం ఉంటే, క్షామం, ఈతి బాధలు తాండవిస్తయ్. జనక్షోభ మితిమీరుతుంది. అందువల్ల ప్రతివారూ యుద్ధం ఎప్పుడు అయిపోతుందా అని ఆత్రంతో చూస్తూ ఉంటారు. యుద్ధము త్వరగా ముగియాలంటే ఆయుధద్రవ్యాలు, మస్తుగా ఉంటే చాలదు. భారతీయుల బర్మనుల సహకారాన్ని పొందటానికి అనుగుణముగా వర్తిస్తేనే గాని వ్యూహం సంపూర్తికాదు. యుద్ధవ్యూహం సంపూర్తి చేసేముందు రాజకీయ ప్రతిష్టంభనదేదో విధముగా పరిష్కరించాలి.

ఐకమత్యము

మన మంతా ఏకమైతేగాని తాత్కాలికముగా గూడా పరిష్కారము సాధ్యము కాదు. మనము మొదటి నుంచి ముస్లిములకు స్వయంనిర్ణయము కావాలనే అంటున్నాము. అదివరకు నాతో ఏకీభవించని వారు సైతము నాతో కలసివస్తున్నారు. కొలహరణము కాకుండా ఏదో విధంగా తాత్కాలికముగా నైనా ఏకీభావము సదుర్చు కోవటము అవసరము.

గాంధి జిన్నా సమావేశం

పరిష్కారానికి రెండు సాధనాలున్నయ్ బ్రిటిషుప్రభుత్వం భారతదేశం అక్షరాజ్యాలకు సుముఖ మనేమాటను విడవాలి. భారతీయులతో పరిష్కారానికి రావటానికి ప్రయత్నించాలి. ఇప్పుడు లిన్లిత్గో వెళ్లిపోతున్నాడు, క్రొత్తవైస్రాయివస్తున్నాడు. ఈ సందర్భంలో బ్రిటిషుప్రభుత్వం నూత్న పంథాన సరిస్తుందనే ఆశ ఉంది. జిన్నాగారు తనకి చేరని ఉత్తరానికి సమాధాన మివ్వ నుంకించటానికి బదులు, వైస్రాయి ఆడించినట్లు ఆడకుండా గాంధీజీ ఉత్తరాన్ని అందచెయ్యమని అడిగి, గాంధీజీని మాసియుంటే ఆయన స్వయంనిర్ణయంప్రకారం సమాధానం కుదరేది. భారతదేశ చరిత్రలో నూత్నాధ్యాయం ప్రారంభమయ్యేది. అయితే అందుకు మనం అదివరకు నోచుకోలేదు. ఇప్పటికైనా మించినదిలేదు. జిన్నాగారు గాంధీ ఉత్తరాన్ని నిరాకరించి విషమసమయంలో తప్పుచేశారు. దాన్ని సరిదిద్దుకోవాలి. ఆయన అల్లా చెయ్యాలని ఆంక్షేశన చెయ్యాలి. ముస్లిం లోకమంతా ఆయన చర్యను హర్షించలేదు. నిజంగా వచ్చినదాన్ని చేకులారా పడదోసుకున్నవాడు జిన్నాగారే. ఇప్పటికైనా జిన్నాగారు సరిగా నడుచుకుంటే చాలు.

అభివందనాలతో సభ ముగిసింది.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 18:—

నేడు అందిన మొత్తములు

	రు.	అ.	పై.
పశ్చిమగోదావరి జిల్లా శింగవరం గ్రామస్థుల వసూళ్లు శ్రీ తల్లాప్రగడ నారాయణమూర్తిగారిద్వారా ...	59	0	0
కృష్ణాజిల్లా పామర్రులోని రైసుమిల్లు కంట్రాక్టర్లు శ్రీ వల్లభనేని నాగయ్య, నూరపనేని సుబ్బారావుగార్లు	25	0	0
నెల్లూరుజిల్లా వింజమూరులోని నెహ్రూ లైబ్రరి కార్యదర్శి ...	18	0	0
వి. కనకయ్యశెట్టి అండు కంపెనివారు మద్రాసు	250	0	0
నైజాంరాష్ట్రం వరంగల్ యువకుల వసూళ్లు శ్రీ యస్. శ్రీరాములుగారి ద్వారా	455	0	0
వరంగలులోని ఆంధ్రయువజనసంఘంవారి వసూళ్లు	100	0	0
లోగడవచ్చిన మొత్తం రు.	5,099	11	3
వెరశి రు.	6,006	11	3

తిండిలేక ఆత్మహత్య

కర్నూలు గ్రామమునసబు రిపోర్టు

కర్నూలు, ఆగస్టు 18:—

కర్నూలు తా॥లో అనుడగుంట్ల గ్రామంలో గొల్ల నాగప్ప అనువాడు తన కుటుంబానికి మూడుగోజులనుండి అన్నంలేదని, వారిబాధ చూడలేక, గ్రామం వెలుపల ఒక చెట్టుకి ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు, పోలీసువారికి ఆ గ్రామం మునసబు రిపోర్టుపంపెను. గొల్లనాగప్ప కుటుంబంలో ఏర్గురుగలరు. అతను తిండికి ధాన్యం సంపాదించ లేకపోయెను.

స్టేటుకౌన్సిలు అభ్యర్థిత్వం

శ్రీ టి. యస్. రామస్వామి అయ్యరు ఉపసంహరణం

మదరాసు, ఆగస్టు 18:—

స్టేటుకౌన్సిలు మదరాసు మహమ్మదీయేతర నియోజకస్థానం యొక్క ఉపఎన్నిక సందర్భంలో నిన్న నామినేషనుల పరిశీలనజరిగినది. శ్రీ సర్. యస్. గోపాలస్వామి అయ్యంగారు, శ్రీ యస్. ముత్తయ్య మొదలియారు, శ్రీ టి. యస్. రామస్వామి అయ్యరుగార్ల నామినేషనులు ఆమోదింపబడినవి. అనంతరం శ్రీ రామస్వామి అయ్యరుగారు తమ అభ్యర్థిత్వం ఉపసంహరించుకొనిరి. తక్కిన ఇద్దరికి పోటీ జరుగును.

శతవృద్ధుని మరణం

బొంబాయి, ఆగస్టు 16:—

కట్టడుడిసౌజా అనే అతడు నిన్న రాత్రి దాదరులో తన యింటిలోని గదిలోని కిటికీలోనుంచి క్రిందపడిచనిపోయాడు. ఇతని వయసు 115 యేళ్లని తెలిసింది. ఇతడు బుద్ధిపూర్వకముగా క్రిందపడలేదు. క్రిందపడడంవల్ల పుర్రెపగిలిచనిపోయాడు. మునిలితనములో వున్నవారికి సహజమైన బలహీనత కూడా యితనికివుంది. అని మరణవిచారణలో పాల్గొన్న జూరరులు చెప్పారు.

ఆయుర్వేద వైద్యులకు



మంచి సదుపాయములు

22 సం॥ అనుభవము. అందుచే మా ఔషధములు అత్యద్భుతముగా పనిచేయుచున్నవి. వైద్యులకు, పెద్ద ఆర్డర్లు యిచ్చువారికి మంచి కమీషన్ యివ్వబడును.

సింధూరములు - లేహ్యములు అనవారిష్టములు దొరకును.

చరకాశ్రమము, 5, అరవీరపాండు స్ట్రీట్, సంటూరు.

(బళ్లారిజిల్లా కప్ప) రాయలసీమ & నెల్లూరుజిల్లాలకు సోల్ ఏజంట్లు:

నేషనల్ మెడికల్ హాల్, కర్నూలు.

మీ కేశాలను కాపాడుకునే సాధనము

మీ కేశాలను కాపాడుకునే సాధనం మీ చేతుల్లోనే వున్నది...అది ఎంతో సులభం, మీ కేశ సౌందర్యాన్ని కాపాడుకొనేటందుకు యెంతో సహాయకారిగా నుండును.

... ఒక్క సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు) అంతపని చేస్తుంది...మరపునకురాదు...దాని అపూర్వమైన సువాసన దాని పేరు వలెనే మనోహరంగా వుంటుంది. ఉచిత శాంపిలుకరు 0-0-9 స్టాంపులు పంపుకొనుడు. ప్రతిచోట అమ్మబడును. సోల్ యేజంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. B

నరసూస్ టూత్ పౌడర్

ధరలలో అనమానము

రుచిలోగాని ధరల అనుకూలతలోగాని యితరములు మిమ్ము తృప్తిపరచలేవు.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హెడ్డాఫీస్, సేలం. MRR 1376

గనోక్లోర్ అన్ని నెగలకు అన్ని భోజ్లకు దొరకును.

ధాన్యంకొట్లకు సీళ్లు

జిల్లా వ్యవసాయశాఖాధికారికి హిందూపూరు రైతుల రాయబారం

(మా విలేఖరుల వద్దనుండి)

హిందూపురము, ఆగస్టు 15:— చిత్తూరు వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరుగారును, అనంతపురముజిల్లా వ్యవసాయశాఖోద్యోగియు ఈ పురమున ప్రస్తుతము బసచేసియున్నారు. వీరు ఒక వారము రోజులుగా హిందూపురము తాలూకాలో పర్యటనము చేసి "ఎక్కువ పంట పండించు విధానా"న్ని గూర్చియు, ధాన్యమును ఎక్కువ నిలువ చేసుకొనరాదనియు, ప్రస్తుతయుద్ధపరిస్థితులను గూర్చియు ఎక్కువ ప్రచారము సల్పిరి.

ప్రస్తుతము ఈతాలూకాలో వేసియుండు గిడ్డరాగి, జొన్న మొదలైన పంటలను పరిశీలించిరి.

రైతుల రాయబారము

నిన్నటిదినము ఈ తాలూకాలోని పందలకొలది రైతులు తమకు ప్రస్తుతముండు కష్టాలను ఈఅధికారులకు విన్నవించుకొన, ట్రావెలర్సు బంగళాలో సమావేశమయిరి.

అందు రైతులు ఎక్కువపంట పండించు విధానములో తమకుగల సందేహాలను తెలుపుకొనిరి.

ప్రస్తుతము రైతులిండ్లలో గలధాన్యాన్ని హిందూపురము అధికారులు సీలుచేసియుండుటమువల్ల తమకు ధాన్యము లేనందున కలుగు కష్టాలను వివరించి, వ్యవసాయశాఖవారు తమ చర్య గైకొని ఈతాలూకా రైతుల కష్టాలను నివారించవలెననియు విన్నవించుకొనిరి.

అందుకు జవాబిస్తూ, డిప్యూటీ డైరెక్టరుగారు ఈ కష్టాలను నివారించుటకు తాము పూనుకొనెదమనియు, తమకెల్లరకుతప్పక సహాయపడను త్వరలోనే జిల్లాకలెక్టరుతో సంప్రదింపులు జరిపెదమనియు తెలియజేసిరి.

ఈ తాలూకాలో వ్యవసాయశాఖవారి పద్ధతుల ననుసరించి వరిపంట పండించిన శ్రీయం. సంజీవరెడ్డిగారికిని, మడకశిరా తాలూకానివాసి బి. శ్రీరామరెడ్డిగారికిని 2 వెండికప్పలను డైరెక్టరుగారు బహూకరించిరి.

అనంతపురం బియ్యం పంపకములో విచక్షణ

అనంతపురము, ఆగస్టు 16:— అనంతపురంలో ఇప్పుడు ప్రజలకు పంచుచుండు బియ్యము తక్కువరకపు మోటుబియ్యము. ఇవిగాక ఇంకా కొంతే మంచిరకము బియ్యంకూడా స్టాకు ఉన్నట్లు తెలిసినది. ఈ మంచిరకమును ఉత్తరువు పొందిన కొందరు పెద్దలకు మాత్రము పంచిపెట్టబడునని తెలియుచున్నది. జిల్లాకలెక్టరుగారిని విచారించగా బియ్యం పంపకములో అట్టి తారతమ్యము వున్నట్లు తనకు తెలియదనిరి. పిమ్మట తహశీల్దారుగారిని విచారించగా అట్టి ఉత్తరువులన్నియు రద్దు చేయబడుననియు మంచిబియ్యము కూడా అందరును కొనవచ్చుననియు తెలిపిరి.

హైదరాబాదునుండి 300 బస్తాలు రాగలవు తెప్పింపబడినవి. అవన్నియు మౌమినివారణకేంద్రములలో పంచిపెట్టబడునని తెలిసినది. జిల్లాలో పైరుపెట్టబడిన పంటల లెక్కాచారము తీసి వాటిఫలితములను తెలుసుకొని జిల్లాకు అవసరమగు ధాన్యమును నిర్ణయించుటకు ప్రయత్నము జరుగుచున్నది.

అనంతపురంజిల్లాలో క్షామబాధితులు

ఆగస్టు 14 తేదీతో అంత్యమగునారమునకు కాటకపీడితులసంఖ్య 1,23,776 కు పెరిగినది. గడచినవారములో ఒకలక్ష 19 వేలమంది మాత్రం క్షామనివారణ కేంద్రములో పనిచేయుచుండిరి. జిల్లా మొత్తముమీద 24 కేంద్రములు క్షామనివారణకు ఏర్పరుపబడినవి.

చెర్లోపల్లి క్షామకేంద్రము

ధర్మవరము, ఆగస్టు 15:— ఈ తాలూకాకు చేరిన చెర్లోపల్లెయను గ్రామమున ఆ ప్రాంతమున కరవుచే బాధపడుచున్నవారి సహాయమునకై ప్రభుత్వమువారు క్షామనివారణకేంద్రమును నేడు ప్రారంభించిరి. నిన్న అధికారులీ ప్రాంతమును పరిశీలించిరి. ఇందుకై వలయు సిబ్బంది ఏర్పరుపబడినది. సమీపగ్రామమున నీత కేంద్రముకూడ ప్రారంభింపబడును.

వస్త్రములు లేకుండుటకు తోడుగా పశువుల వెలలు వ్యవసాయకులకు వలయు ఇనుప సామగ్రుల యొక్కయు వెలలు అమితముగా హెచ్చుచున్నందున రైతులు ఎక్కువకష్టములకు పాలగుచున్నారు. పారపు కొనలసిన ఇనుపలేకు ఇంతవరకు 0-3-0 లకి చ్చునది ఇపుడు రెట్లు హెచ్చిపోయినది. ఇట్లే తక్కినవి. రైతులకు ఎట్లు సేద్యముచేయవలెనో తోచకున్నది.

రాజమండ్రిలో రేషనింగు

15 వ తేది నుండి అమలు

(మా విలేఖరులవద్దనుండి)

బళ్లారి, ఆగస్టు 16:— బళ్లారి పట్టణములో రేషనుడిపోను నిన్న బళ్లారిజిల్లా కలెక్టరు ఐ. యం. ఫ్రేజరుగారు, ఫోర్టు ప్రాంతములో తెరచిరి. వారి వెంటవారి పర్సనలు అసిస్టెంటు అసు బి వీరభద్రయ్యగారు వచ్చిరి. వీరిద్దరును పట్టణమంతయు తిరిగి రేషనింగు డిపోలకై చేయబడిన ఏర్పాటులను తనిఖీ చేసిరి.

నిన్నటినుండియు బళ్లారి పట్టణములోను చుట్టుప్రక్కల రెండు మూడు మైళ్లదూరములో నున్న గ్రామాలలోను రేషనింగు ఏర్పాటుచేయబడెను.

జనసంఖ్య

బళ్లారి మ్యునిసిపాలిటీలోని జనసంఖ్య గత జనాభా లెక్కలప్రకారం 58,000 మాత్రమే కాని యిప్పుడు రేషనింగుకొరకై చేయబడిన లెక్కలప్రకార 70,000 లెక్కలేలినది. ఇందుకు కారణమేమనగా, ఇప్పుడువచ్చిన కరవువల్ల పాటకపు జనులు చాలామంది బళ్లారి పట్టణంలోనికి చేరియున్నారు. 800 ఇండ్లకొరకే రేషను డిపో చొప్పున 40 రేషనుడిపోలు మొత్తముమీద 22 వార్డులలోను తెరవబడెను. ప్రస్తుతం యీ డిపోలలో బియ్యమున్నూ జొన్నలన్నూ అమ్మబడుచున్నవి.

సప్లైలు

ఈ బళ్లారిజిల్లాకు నెల 1 కి 500 టన్నుల బియ్యం ఇంకా ఎక్కువగా సప్లయి చేయబడుటకై గవర్నమెంటువారు శాంక్షన్ చేసిరి. ఇందువల్ల యీ జిల్లాకు మొత్తము 2,500 టన్నులబియ్యం ప్రతినెల సప్లయి కాగలదు.

కాని, శాంక్షను చేయబడిన యీ బియ్యం పరిమితివరకు యీ జిల్లాకు దిగుమతి యగుట లేదు. జూలై నెలలో శాంక్షను చేయబడిన పరిమిత బియ్యంకూడా ఇంతవరకు సప్లయి కాలేదని అధికారుల ద్వారా తెలియుచున్నది. రవాణా సౌకర్యములు తగినంతగా లేకపోవుటయే ఇందుకు కారణమనుచున్నారు. కాబట్టి యిప్పుడు డిపోలకు సప్లయిచేయబడియున్న బియ్యం ఒక్కవారానికి మాత్రమే సరిపోవును. నిల్వవున్న సరకు యావత్తు 10 రోజులకు మాత్రం సరిపోవును. బళ్లారికి చుట్టుప్రక్కల రెండుమైళ్లలో ఉండే గ్రామాలకుకూడా సప్లయిచేయవలసి యున్నది.

ఈ స్కీము వ్యవహారం యావత్తు చూచుచుండుటకై ఒక స్పెషలు తహసీల్దారున్నూ రిసెప్షను తహసీల్దారున్నూ నియమింపబడియున్నారు. వీరిద్దరు కలెక్టరుగారి పర్సనలు అసిస్టెంటుయొక్క అజమాయిషీ క్రింద పని చేస్తూ ఉంటారు.

కోటా

ప్రస్తుతం పెద్దవార్లకు మనిషి 1 కి రోజు 1 కి అర్ధశేరు బియ్యం చొప్పునయున్నూ, 3 సం॥ల వయస్సుకు 12 సం॥ల వయస్సుకు మధ్యవయస్సుగల పిల్లలకు 1 కి రోజు 1 కి పావుశేరు చొప్పున బియ్యం సప్లయి చేయబడును.

రాజమహేంద్రవరంలో బియ్యపుధరలు

రాజమహేంద్రవరము, ఆగస్టు 15:— స్థానికపత్రికలతో సంప్రదించి ఈక్రింద తెలుపబడిన ధరలప్రకారము యీ నెల 14-వ తేదీనుండి బియ్యపుబస్తాలను అమ్ముటకు రాజమహేంద్రవరం సబుకలక్టరుగారు ఉత్తరవు జారీచేసిరి. 222 పౌండ బస్తా అక్కడకు రు 21-4-0, కొనామణి, కృష్ణకాటుకలకు రు. 22-0-0, కిచిరి రు. 22-8-0

బస్తా వకటింటికి, అన్నిరకముల పంపుడు బియ్యమునకు ఒక అర్ధరూపాయి ఎక్కువ పుచ్చుకొనవచ్చుననిరి.

కడపలో కో-ఆపరేటివ్ రిజిస్ట్రారు

కడప, ఆగస్టు 16:— కో-ఆపరేటివ్ రిజిస్ట్రారుగారైన శ్రీ పతియనాథన్ గారు శుక్రవారం, శనివారం ఈ రెండు దినములలో ఈ పట్టణమున గల వివిధ సహకారసంస్థల చూచి వారి అభివృద్ధికై తగు సలహాలు నొసగిరి. చేతి సహకారసంఘమువారి ప్రతినిధులు వారికలుసుకొనగా వారితో రిజిస్ట్రారుగారు నూలు సప్లయి, కూలి, రవాణా విషయములు చర్చించిరి. కడప కో-ఆపరేటివ్ హోల్సేలుస్టోర్సు ప్రసిడెంటుగారైన రా॥ సా॥ పి. నారాయణరెడ్డిగారు ఆహారపదార్థములను సప్లయిచేయు స్కీములో కడపజిల్లాను కూడ చేర్చవలెననియు, ఈ జిల్లాకు ఎక్కువగా బియ్యము సప్లయి చేయవలెనని కోరగా ఆ విషయములు అనుకూలముగా యోచింపబడునని చెప్పిరి.

కీ॥ శే॥ ఓలేటి సీతమ్మగారు

రాజమహేంద్రవరము, ఆగస్టు 15:— తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు ప్రచారకులలో నొకరగు శ్రీ ఓలేటి నరసింహంగారి భార్య శ్రీమతి ఓలేటి సీతమ్మగారు యీ నెల 10 వ తేదిని, జ్వరముచేత, సీతానగర ఆశ్రమములో, 32 వ ఏట, చనిపోయిరి. శ్రీ సీతమ్మగారు కాంగ్రెసు పార్టీ పక్షమున రెండుటరములు తూర్పు గోదావరి జిల్లాబోర్డు సభ్యులుగా నుండిరి.

క్షామనిధివసూళ్లకు బొంబాయిలో ఏర్పాట్లు

దేశభక్తునికితోడ్పడ ఉపసంఘ నియామకం

(మా విలేఖరులవద్దనుండి)

బొంబాయి, ఆగస్టు 16:— నిన్న బొంబాయిలో రాయలసీమ క్షామనివారణసంఘ మొకటి స్థాపింపబడింది. ఈ సంఘమువారు దేశభక్త కొండ వెంకటప్పయ్యపంతులుగారి రాకకై వేచియున్నారు.

బొంబాయినగర, పరిసరములలో నివసించెడి ఆంధ్రులు, చాలకాలమునుండి నివాసమేర్పరుచుకొనియుండే తెలుగువారు నిన్న సాయంకాలం దాదరులోని ఆంధ్రమహాసభాకార్యాలయమున సమావేశమైనారు. బొంబయిప్రభుత్వ ఆర్థికశాఖకు జాయింటు సెక్రెటరీయగు శ్రీ బుర్రా వేంకటప్పయ్యగారు ఐ. సి. ఎస్, అధ్యక్షత వహించిరి. శ్రీ కొండ వేంకటప్పయ్యగారు బొంబాయి నగరానికి సెప్టెంబరు మొదటివారంలో వస్తామని బొంబాయి ఆంధ్రమహాసభ కార్యదర్శిగారికి వ్రాశారనియు, శ్రీ వేంకటప్పయ్యగారు వచ్చేలోపుగ ఆంధ్రప్రముఖులొకకమిటీగ ఏర్పడినచో, వారెల్లరు శ్రీ వారికి సాయపడుటకు వీలుండుననియు, నిరాశ్రయులను ఆంధ్రులవద్దనుండియు, ఆంధ్రేతర ప్రముఖుల వద్దనుండియు వసూలు చేయవచ్చుననియు, పూనా, షోలాపూరు, అహమ్మదునగరము మున్నగుచోట్లనూ చాలమంది తెలుగువారు గలరనియు శ్రీ నాగేశ్వరరావుగారు మొదట చెప్పెగు.

సభకు వచ్చినవారెల్లరును రాయలసీమ క్షామనివారణకుగాను ద్రవ్యమును వసూలు చేసెదమనియు, అన్నివిధముల తోడ్పడెదమనియు సిప్పివ మీదట సంఘము స్థాపింపబడెను. ఆ సంఘమునకు ప్రస్తుతము ఆరువదిమందిసభ్యులు నియమింపబడిరి.

సంఘపు కార్యవర్గం

బొంబాయి తెలుగుప్రముఖులను, కంట్రాక్టరులను, అసు దివాన్ బహదూరు నారాయణరావు విఠల్ శాయనగారు కమిటీ కధ్యక్షులుగ నియమింపబడిరి. అయిదుగురు కార్యదర్శులును, ఇరువురు కోశాధిపతులను నియమింపబడిరి. కార్యదర్శులు శ్రీ నల్లాంచక్రవర్తుల నరసింహాచార్యులుగారు, శ్రీ వేకట్రావు శిష్టాగారు, శ్రీ దుండిగళ్ల రాజేశ్వరయ్యగారు, శ్రీ చావలి నాగేశ్వరరావుగారు, శ్రీ భైరవరసు హనుమంతరావుగారు. కోశాధిపతులు, శ్రీ పాత్రుని వేంకటనారాయణగారు, శ్రీ జేరిరాజు లక్ష్మీనరసింహారావుగారు.

కమిటీ రాగలవారం సమావేశం కావలసినట్లూ, అప్పుడు పూర్తి కార్యనిర్వాహక వర్గాన్ని నియమింపవలసినట్లూ తీర్మానింపబడెను.

ఇచ్చట నివసించెడి తెలుగువారి కొకర్తవంతములగ నుండెడి ఫిర్యాదులను ఆంధ్రదేశములోని ఫిలింకంపెనీలవారు ఉచితంగానో సరసమైనరేట్లకో పంపిన, వానిని ప్రదర్శింపవచ్చుననియు, అందుమూలంగా కొంత సొమ్ము వసూలగుననియు, బొంబాయినగరమేగాక, రాష్ట్రంలోను సుమారు 2,00,000 మంది తెలుగువారు గలరనియు, వారందరును రాయలసీమలోని తమవాడి తెలుగువారి దుస్థితిని గమనించి అన్నిచిత్రముల క్షామనివారణసంఘమునకు సాయపడవలసియుందు రనియు శ్రీ నాగేశ్వరరావుగారు పలికిరి.

సంఘకార్యాలయము "లక్ష్మీ భువన్, గ్రాంట్ రోడ్, బొంబాయి, 2" వద్ద ఉండును. ఉత్తరములు పైచిరునామాను ఇంగ్లీషులోనే వ్రాయవలసియుండును.

బెజవాడ పత్రికాధిపతికి సన్మానము

బెజవాడ, ఆగస్టు 15:— బెజవాడలో వెలువడు స్థానిక తెలుగు వారపత్రిక అగు ముసులోలు పత్రికాధిపతియగు శ్రీ బండి బుచ్చయ్యచౌదరిగారికి మునిసిపల్ హైస్కూలునందు వంగిరి జమీందారు జవ్వాది లక్ష్మయ్య నాయుడుగారి అధ్యక్షతను సన్మానసభ జరిగెను. సన్మానసంఘాధ్యక్షులగు రావుసాహెబు గారపాటి ఆంజనేయచౌదరిగారు సన్మానసంఘముతరపున బుచ్చయ్యగారికి స్వాగత పత్రము సమర్పించిరి.

మహబూబు అలీబేగ్ సాహెబుగారి అధ్యక్షతను జరిగినసభలో శ్రీ చౌదరిగారిని ప్రశంసించుచు పలువురు ఉపన్యసించిరి.

గుఱ్ఱపుపందెములు జరిపినందుకు జరిమాన

భీమవరం, ఆగస్టు 15:— మొన్నటిదినము గుర్రపుపందెముల సందర్భంలో సబ్ యిన్‌స్పెక్టర్ శ్రీ బి. వీరాస్వామి నాయుడుగారిచే రేసింగ్ యాక్టుక్రింద దాదాపు 30 మందిపైన పెట్టబడిన కేసులు సబ్ మేజస్ట్రీటుగారైన శ్రీ వెంకయ్య నాయుడుగారు విచారించి పందెములకు ముఖ్యకారకుల కిరువురకు చెరి 50 రూపాయలు చొప్పున తతిమవారికి ఒక్కొక్కరికి 10 రూపాయల చొప్పునను జరిమానాలు విధించిరి.

నెల్లూరులో స్త్రీ మానభంగము

ఇరువురి అరెస్టు

(మా విలేఖరుల వద్దనుండి)

నెల్లూరు, ఆగస్టు 15:— ఈనెల తే 11 వ రాత్రి 2 గంటలకు నెల్లూరులో ముస్సరు రుండగీండ్రు గోటూరు వారి అగ్రహారము పోయిరి. ఒకయింటిదరం దాలో ఒకస్త్రీ పరుండియుండగా పై ముస్సరు ఆమెను బలవంతముగా చెరుచుటకు ప్రయత్నించిరి. ఆమె అవమానముపడలేక భావిలో దూకబోగా భావిగట్టుమీద ఈ రుండగీండ్రు ఆమెను చెరచినట్లును, గాయములు కలుగజేసినట్లును పోలీసుస్టేషనులో రిపోర్టుచేయబడెను. పోలీసువారు విచారించుచున్నారు. గిడ్డంగివీధిలోవున్న సిద్దయ్యను, మాటువుడుగు మస్తానును పోలీసులు అరెస్టు చేసిరి.

అప్పీలులో శిక్షాకాలము తగ్గింపు

కాకినాడ, ఆగస్టు 16:— గత మాసములో కాకినాడ సబు డివిజనలు మేజస్ట్రీటుకోర్టులో డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్సు క్రింద రెండేండ్లు కఠిన శిక్ష విధింపబడిన విద్యార్థి శ్రీ చెలికాని లక్ష్మణరావుకేసు అప్పీలులో జిల్లా జడ్జీగారు శిక్ష 4 మాసములు అనుభవించినది చాలనని నిన్నటి రోజున తీర్పు చెప్పిరి టెలిగ్రాఫ్ తీగెలు త్రెంచు ప్రయత్నమునకు రెండేండ్లు, ఆక్షేపణకరమగు కరపత్రము ఉంచుకొన్నందుకు రెండేండ్లు కఠిన శిక్ష (రెండు శిక్షలు ఒకే కాలమున అనుభవించునట్లు) క్రింది కోర్టులో విధింపబడెను.

బెజవాడలో పోలీసు సోదా

బెజవాడ, ఆగస్టు 15:— బెజవాడలో గల విజయవాడ సెంట్రల్ కోఆపరేటివు బ్యాంకును పోలీసువారు సర్చి చేసి అందుగల నోటరీమిషనును తీసుకుని పోయిరి. ఆ మిషను తమదికాదని బాంకివారు చెప్పిరని తెలియుచున్నది.

కీ॥ శే॥ నామా కృష్ణప్పగారు

ధర్మవరం, ఆగస్టు 16:— వేరుసెనగ వ్యాపారముచేయు గొప్ప వర్తకుడగు నామా కృష్ణప్పయను 30 ఏండ్లు ప్రాయము వారు గత బుధవార ముదయము క్షయవ్యాధిచే మరణించిరి.

కీ॥ శే॥ బాలిక శారద

కడప, ఆగస్టు 16:— వెల్లూరు జెయిలులో డిటెన్యూగానున్న శ్రీ డి. రామసుబ్బారెడ్డి ఎం. ఎల్. సి. గారి కు సం॥ ఈడుగల శారద అను పుత్రిక అగ్ని ప్రమాదమువల్ల గత గురువారము మరణించెను.

నూజివీడు

ఆగస్టు 15:— శ్రీరాజా రంగయ్యప్పారావోన్నత పాఠశాల విద్యార్థుల తెలుగు సారస్వత సంఘపు అభ్యుదయోత్సవములు నిన్న సాయంకాలము శ్రీరాజా రంగయ్యప్పారావు బహద్దరు, ఎం. ఏ. ఉయ్యూరు యువరాజావారి అధ్యక్షతక్రింద జరిగినవి. 'వీణ' పత్రికా సంపాదకులు శ్రీ పాటిబండ మాధవశర్మగారు, అభ్యుదయోపన్యాసము నొసంగిరి.

బొమ్మిడి

బొమ్మిడి, ఆగస్టు 16:— కడచిన శుక్రవారం బొమ్మిడిగ్రామపు మంచినీళ్ల చెర్వులో నొకరాతి పురుషవిగ్రహము బయటపడినది. చెర్వుదగ్గరనున్న మట్టి చెట్టుబద్ద పెట్టి పూజలొనర్చిరి. రాత్రి భజన చేసి ఫలాహారములు పంచిపెట్టిరి. ఆ రాత్రి రెండువందలమంది చేరిరి. యింతకుముందు ఏ యాలయములేని యీ చోటులో నీ విగ్రహము ప్రత్యక్షమగుట అందరికి విచిత్రంగా నున్నది.

నరసారావుపేట

ఆగస్టు 16:— స్థానిక వర్తకులు శ్రీ పులుపుల సత్యనారాయణగారు, శ్రీ రావుసాహెబు వినపాముల సీతారామయ్యగారికి మొన్నటిరాత్రి గొప్ప విందొనర్చిరి.

స్థానిక మునిసిపల్ కమీషనరు శ్రీ చల్లా విశ్వేశ్వరరావుగారిని యిచ్చలనుండి నెల్లూరు జిల్లాకు బదిలీజేయుటచే, ఆ స్థానమునకు యిచ్చట మునిసిపల్ ఆఫీసులో మేనేజరుగా పనిజేయుచున్న శ్రీ ప్రథల నారాయణమూర్తిగారిని కమీషనరుగా ఏర్పాటుజేసినటుల వుత్తరువులు వచ్చినవి.

రాజమహేంద్రవరం

ఆగస్టు 15:— హిందూ దేవాలయబోర్డు కమీషనరుగా నియమింపబడిన సందర్భమున 14 వ తేదీన శ్రీ భావరాజు వెంకటకృష్ణారావుగారికి రాజమహేంద్రవర న్యాయవాద సంఘమువారు హిందూసమాజమువారు, శ్రీ మద్భూతి శివరామకృష్ణయ్యగారు అల్పాహార విందు నొసంగిరి.

శ్రీ విక్టోరియా వితంతుశరణాలయ బాలిక శ్రీమతి కమలాదేవికిని రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ ఏ. వి. శివరావుగారికి 14 వ తేదీన ఆనంద ఆశ్రమములో, హితకారిణి సమాజమువారి యాజమాన్యమున, వివాహము జరిగెను.

వెంటనే కావలెను

ఈ దిగువ ప్రతి యొక్క జిల్లాకు జిల్లా ఆర్గనైజర్లు కావలెను.

కడప

అనంతపురం

కర్నూలు

మంచి అలవెన్సు, ధారాళమైన కమీషను యివ్వబడును. ఇన్సూరెన్సు వ్యాపారంలో బాగా అనుభవంగలవారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను.

న్యూ యిండియా అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

నెం. 4 & 5, ఫస్టులైన్ బీచు, మదరాసు.

క్షయరోగ సంజీవిని

భారత ఆయుర్వేదఫార్మసి, ధర్మవరము (అనంతపురంజిల్లా)

నిరాశకు చోటులేదు — అన్ని క్షయములను మాన్పును

నూటికి నూరుపాళ్లు గుణమిచ్చినది. బంగారు భస్మములు మొదలుగవని చేరినయౌషధము 10 దినాలకు రు. 25లు 20 దినా. రు. 45; 30 దినా. రు. 65లు 40 దినా. రు. 80 లు. ఆర్డరుతో 1/4 అడ్వాన్సు పంపవలెను. బౌషధముతోపాటు వివరములు తెల్పబడును.

భిషక్శిరోమణి షేఖ్ ముస్కీన్ వలీసాహెబ్.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లమును నిలిపి పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతివారుధ్యము కలిగించును. సీసా 1-కి రు 3/-పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం తూ॥గో॥

ఉష్ణదేశాలలో వాడటానికి ప్రత్యేకంగా తయారుచేయబడినది



"రిలయన్స్"

గ్యారంటీ రోల్డ్‌గోల్డుకేసు, మాయని ఉక్కుబ్యాకుగల చేతిగడియారం. వైస్ డింగ్ స్టైం పైనున్న ప్రత్యేకకాలపు 15 జాయల్సు, లివర్ మూమెంటు గల యీగడియారమును దుమ్ము, చెమటనుండి కాపాడును.

రెండు సంవత్సరాలు వ్రాతపూర్వకంగా గ్యారంటీ యివ్వబడును. సాదా ధరలు రు. 80

Orr & Sons Ltd

MADRAS. OOTACAMUND. RANGOON.

POST BOX No 317 MADRAS

CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

మదరాసు రేడియో

(20-8-1943 శుక్రవారం)

(వి. యం. యం. 211 మీ) ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 పార్వతి కళ్యాణరామన్.

మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం. 2-5 క్లారియనెట్. 2-10 వి. యం. రామమూర్తి. 2-30 హైస్కూళ్లకై ప్రసారం 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 పిల్లలకై ఆంగ్లమునప్రసారం. 5-0 రికార్డులు. 5-30 శిష్టు శ్రీరామశాస్త్రి (వీణ) 6-15 రికార్డులు. 7-0 పార్వతి కళ్యాణరామన్. 7-45 తమిళప్రసంగం. 8-0 శిష్టు శ్రీరామశాస్త్రి (వీణ) 8-45 తమిళ నాటకం. 9-0 రికార్డులు. 10-0 నుండి 10-30 వి. యం. రామమూర్తి.

(48.78 మీ) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో వలె.

(41.27 మీ) మ. 1-0 నుండి 2-0 మదరాసు 1 లో వలె. 2-0 క్లారియనెట్. 2-5 తెలుగులో వార్తలు. 2-10 నుండి 3-30 మదరాసు 1 లో వలె.

సా. 4-30 నుండి 6-15; 6-30 నుండి 7-0 మదరాసు 1 లో వలె. 7-0 తెలుగులో యుద్ధవిమర్శ. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. 7-45 నుండి 9-20 మదరాసు 1 లో వలె.

(48.73 మీ.) రాత్రి. 9-30 నుండి 10 30 తెలుగులో భక్త రామదాసు కాలక్షేపం-శ్రీ యం.వి. సూర్యనారాయణరావు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 18:— 1-0 గం.

పవరను 1-కి	(టోపు ధర)	51-14-0
పవరను 1-కి	(చిల్లర ధర)	52-2-0
పెట్లా బంగారు	(తులం)	75-0-0
గోల్డు మూసా తులము 1-కి		74-0-0
వీసవెండి తులము 100-కి	(తెడి)	110-0-0
వెండి తులం	1-కి	1-2-0

ఈ అవష్టంభన ఎట్లు తొలగును

భారత రాజకీయాలపై ఆర్థరుమూరు సమీక్ష

వర్తమానానికి భారతీయులు భవిష్యత్తుకు బ్రిటిష్‌వారు ప్రాధాన్య మిస్తున్నారు

స్టేట్స్‌మెన్ పత్రిక మాజీసంపాదకుడగు ఆర్థర్ మూరుగారు ట్రిబ్యూన్ పత్రికలో నిట్లు వ్రాయుచున్నారు:—

లిన్‌లిత్‌గో ప్రభువు ఏడు సంవత్సరముల పైగా గొప్పభారమును ఓర్పు, ధైర్యము, నిబ్బరముతో నిర్వహించెను. రాజకీయరంగమునందు తనకు గలిగిన ఆటంకములవిషయమై ఆయన యిటీవల భారతశాసనసభలో గావించిన సింహావలోకనము వలన, స్థితిగతులవిషయమై ఆయన గావించిన వ్యాఖ్యానమునకును యితరుల వ్యాఖ్యానమునకును ఎంతభేదముండ వీలునో స్పష్టమైంది.

అసంగతమగు పద్ధతి

భారతభవిష్యత్తు విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారి ఉద్దేశ్యములనుగూర్చి ఏర్పడిన అనుమానములను తొలగించుటకు యుద్ధప్రారంభమునుండియు తాను గట్టిప్రయత్నములు గావించుచుండెనని లిన్‌లిత్‌గో ప్రభువు చెప్పుమాటలతో మన మేకీభవింపవచ్చును. కాని ప్రతిఅవష్టంభములోన భవిష్యత్తుకంటె ప్రస్తుతమే యెక్కువ ప్రాధాన్యము వహించును. ప్రస్తుత స్థితిగతులను పరిష్కరించుటకు సరియైన చర్యగైకొనుచో ముందుగూడ సరియైన చర్య గైకొందురుగదా యను నమ్మక మేర్పడును. భవిష్యత్తు గతము మీద నను, వర్తమానకాలముమీదను ఆధారపడియుండును. ప్రస్తుతసమయమును నిర్లక్ష్యముచేసి, భవిష్యత్తుకు ప్లానులు వేయుట అసంగతమని కార్యవాదులు తలతురు.

లిన్‌లిత్‌గో ప్రభువు ఎప్పుడు మాట్లాడినను భవిష్యత్తు విషయమేమాట్లాడుచున్నాడు. రాజ్యాంగవిధానమును నిర్మింపవలసిన ఆవశ్యకతను గూర్చియు, సదరు రాజ్యాంగ విధానమును, భారతీయులే తయారు చేయవలసిన ఆవశ్యకతగూర్చియు, ఆయన పదేపదే చెప్పుచున్నాడు. ఇందు విషయమై భారతీయులకు ఏకీభావము లేదనియు, భారతీయులు నిర్మాణాత్మకమగు యెట్టి సూచన గావించియుండలేదనియు ఆయన ఘోషిం.

భారతీయుల కోరిక - బ్రిటను నిరాకరణ

భారతదేశమునందలి అన్ని పార్టీలవారును ప్రస్తుతసమయమున చేయదగినదానికి ప్రాముఖ్యమొసంగుచున్నారు. తత్కాల సదృశమగు చర్య గైకొనక పోవుటవల్ల నిరాశ ఏర్పడినప్పుడు, తమకుగల తీరిక సమయమును కాలగర్భములో నుండి ఎట్టిదో తెలియరాని భవిష్యత్తు విషయమై వారు కీచులాడుకొనుచున్నారు. యుద్ధప్రయత్నములో తమకు పాలుండవలెనని వారు కోరిరి. యుద్ధమును నిర్వహించు బాధ్యత తమదిగా నుండవలెనని వారు చెప్పిరి. కాంగ్రెసు, లీగువారికో కూడియున్న జాతీయ ప్రభుత్వ మేర్పరుపవలెనని వారు కోరిరి. యుద్ధానంతరము బ్రిటిషు ప్రభుత్వమువారు భారతదేశమునకు ప్రసాదింప దలచుచున్న వరమును యిప్పుడే ప్రసాదింపవలెనని వారు కోరిరి. ఈ కోర్కె బ్రిటిషుసంప్రదాయములకును, ఐరోపీయ సంప్రదాయములకును యెంతయు అనుగుణముగా నున్నది. దీనిని బ్రిటను నిరాకరించెను.

బ్రిటను వైఖరి

యుద్ధసమయమునందు బాధ్యత ఇండియా మంత్రికిని, పార్లమెంటుకును వుండవలెనని క్రిప్సు రాయబారమునకు పూర్వము, అనంతరము గూడ బ్రిటను చెప్పుచుండెను. జాతీయప్రభుత్వములో చేరుటకు వివిధపార్టీలు ఒడంబడిక చేసికొన్నను తాము ఈ నిర్ణయము మార్చుకొనరనియు, అధికారమును భారతీయులకు సంక్రమింప జేయరనియు వారు తెలిపిరి. క్రిప్సు రాయబారానంతరము ఇండియా ప్రభుత్వపక్షమున మాటలాడుచు, భారత పార్టీలన్నియు ఒడంబడికకై చేసికొనుచో బ్రిటిషుప్రభుత్వమువారు అధికారమును భారతీయుల హస్తగతముచేయ సంగీకరింపవచ్చునని సర్ ముల్లాన్ అహమ్మద్ గారు భారతశాసనసభలో సూచింపగా కంటనే ఎమెరీగారు ఆయన పొరబాటును బహిరంగముగా సవరించి, పార్లమెంటు ఆధ్యత చెక్కుచెదరకుండ నుండవలెననని కెప్పెను.

బ్రిటిషు సంప్రదాయములకు విరుద్ధం

బ్రిటిషుసంప్రదాయానుసారము రాజ్యాంగాభివృద్ధి వ్రాతమూలకమగు రాజ్యాంగ విధానముల మూలకముగా జరుగదు. క్రొత్త ఆచారముల నేర్పరుచుటకల్ల కలుగనున్న యుద్ధం ప్రారంభమైనప్పుడు భారతీయులకు ఈ సంగతి గానే చెప్పిరి. యుద్ధసమయమున రాజ్యాంగవిధానము తయారుచేయ వీలుపడదనియు, జాతీయప్రభుత్వ మేర్పరుచుట ఉత్తమపద్ధతి యనియు, రాజ్యాంగవిధానము నిర్మించుసమయము వచ్చినప్పుడు, భావి రాజ్యాంగమునకు జాతీయప్రభుత్వము ప్రాతిపదికముగా నుండుననియు వారు చెప్పిరి. భారతీయు లనుసరింపగోరిన బ్రిటిషు సంప్రదాయమును బ్రిటిషువారు నిరాకరించి భారతీయులు స్వయముగా, అదియు యుద్ధసమయమున ఒక రాజ్యాంగవిధానమును తయారు చేసికొనవలెనని చెప్పుటచే బ్రిటిషువారి ఉద్దేశ్యములవిషయమై భారతీయుల సందేహములు వృద్ధియైనవి.

యుద్ధసమయములో రాజ్యాంగము నిర్మించు పని పూర్తికాదని రాజప్రతినిధి ఉపన్యాసములో నంగీకరించినను రాజ్యాంగ నిర్మాణ ప్రయత్నము అభివృద్ధి కానందుకు వంతించి నిరాలస్యముగా భారతీయులకు పూనుకొనవలెనని కోరెను. భారతీయులు వర్తమానమునకును బ్రిటిషువారి భవిష్యత్తుకును ప్రాధాన్య మొసంగుటవల్ల ప్రతిబంధము మేర్పడి, ముఖ్య నాయకులు చెరసాలల్లో నుండుటచే ఈ సలహా ననుసరించుట మరింత కష్టమగుచున్నది.

భారతీయుల అనుమానములు

హిందూ మహమ్మదీయ సఖ్యత విషయమై మనము చెప్పుమాటలు నిజమగునియు, కేవలము కృత్రిమములనియు భారతీయులు నమ్ముచున్నారు. ఈ విషయమును మనము గ్రహింపవలసియున్నది. హిందూ మహమ్మదీయ కలహముల వలన బ్రిటనుకు లాభము, నష్టమేమియులేదు. హిందూ మహమ్మదీయ సఖ్యతను వాంఛించుచున్నామని మనము తేలికగా, పదేపదే చెప్పుచుండుటో మోసగాండ్లమనియు, అవినీతిపరులమనియు భారతీయులు తలతురు. హిందూ మహమ్మదీయ సఖ్యతకై బ్రిటిషు ప్రభుత్వమువారు వాంఛించుచున్నారని తలచువారు భారతదేశములో నెవ్వరు లేరు. ఇది కేవలము అనుమానము కాదు. భారతీయుల నిశ్చితాభిప్రాయము. యుద్ధసమయములో భారతీయులు రాజ్యాంగవిధానము నిర్మించుకొనవలెనని మనము పట్టుపట్టుట యిందుకు నిదర్శనమని వారనుచున్నారు. యుద్ధము ప్రారంభమగు నంతవరకు బ్రిటిషువారిట్టిమాటలు చెప్పుచుండలేదు. తద్వ్యతిరిక్తముగా చెప్పుచుండిరి. బ్రిటిషువారు భారతీయులతో నాలోచించి, అందరికి అంగీకారమగు ఒడంబడికచేయ బ్రయత్నింతురుగాని, రాజ్యాంగమును నిర్మించు బాధ్యతమాత్రము బ్రిటిష్‌వారిదే ననియు, ఈబాధ్యతను తాము వెనుకటికిని వదలుకొనపీలు లేదనియు సైమన్ కమిషను లగాయతు ఇండియాబిల్లు శాసనమగువరకు బ్రిటిషు ప్రభుత్వమువారు చెప్పుచుండిరి.

భారతీయుల సహనము

భారతీయులు యుద్ధసమయావసరమును గ్రహించుచున్నారు. భారతీయులపై అవిశ్వాసముండుటచేతను యుద్ధమును తాము ఎక్కువ భాగముగా నిర్వహింపగలమని తలచుటచేతను బ్రిటిషువారు ఈ సరి క్రొత్త సిద్ధాంతమును ప్రతిపాదించుచున్నారని భారతీయుల అభిప్రాయము. హిట్లరును జపానును సంతృప్తిపరుప బ్రిటిషుప్రభుత్వమువారు ప్రయత్నించుచుండిన సమయమున భారతదేశములో సుభాష్‌బోసు పార్టీవారు, అహింసావాదులను గాంధి పార్టీవారు తప్ప మిగిలిన భారతీయులందరు హిట్లరుకు ప్రతికూలముగా నుండిరి. హిందూమహమ్మదీయ సఖ్యతవిషయమై బ్రిటిషువారు చెప్పుమాటలు కపటములని భారతీయులు గ్రహించినను వేచియుండు మన్నప్పుడు వేచియుండు సహనశక్తి వారికి కలదు. యుద్ధసమయములో జాతీయకోరికలమన్నప్రభుత్వ మేర్పరుచు సూచనను నిరాకరించి, అందుకు ప్రత్యామ్నాయంగా బ్రిటిషువారు చెప్పుమాటలన్నియు కపటవాక్యములని భారతీయులు తలచుచున్నారు.

బ్రిటిషువారి స్వభావములో మరియొక లోపము కలదు. ప్రజలు నిజముగా గాంక్షించుచో తమకువలె యితరజాతులకును స్వపరిపాలన ముండవలెనని బ్రిటిష్‌వారు నమ్ముచున్నారు కాని వారు స్వతంత్రులుగా నుండుటచేత అస్వతంత్రజాతుల కష్టములను, దుఃఖములను గ్రహింపజాలరు. స్వపరిపాలనమునకై ప్రజలు నిజముగా వాంఛించుచున్నారను నమ్మకము వారికి కలిగి నప్పుడు వారలొంగి ప్రజలకు స్వపరిపాలన మొసంగి మరల వారిజోలికి పోరు.

క్రొత్తరాజప్రతినిధి అవకాశము

భారతప్రతిష్టంభమును పరిష్కరింపవలసిన సమయము ఆసన్నమగుట లేదా? యుద్ధము ఆఖరుగట్టములో ప్రవేశించినది. యుద్ధానంతర దశ సమీపించుచున్నదని రాజప్రతినిధి చెప్పినమాట యెంతయు సముచితముగానున్నది. ఒకప్రభుత్వములో పని చేయుటకు భారతీయులు ఒడంబడుట వలదనియు, నిజమైన అధికార మొసంగుటకు పూర్వము భారతీయులు వ్రాతపూర్వకమైన రాజ్యాంగమును తయారుచేయవలెననియు కుముందుగూడ బ్రిటిషుప్రభుత్వము చెప్పుచుండునా? కాంగ్రెసువారు జిన్నాక్రింద పనిచేసెదరని గాంధిగారును, కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు అబుల్‌కలమ్ ఆజాదుగారును చెప్పియుండిరి. కాంగ్రెస్‌వారు తన ప్రభుత్వములో నుండవచ్చునని జిన్నాగారు ప్రకటించిరి. బ్రిటిషు ప్రభుత్వమువారు తాము చేయదగినది చేసి, భారతీయులకు అధికారము సంక్రమింపజేయవలెనని జిన్నాగారు కోరిరి. వావెలు ప్రభువు కష్టతరమైన పనిని నెత్తిన బెట్టుకొనెను. ఆయన బాధ్యత గూడ చాలా గొప్పది. భారతీయులను ఏకము చేయవలెననియు, ఇండియా-బ్రిటనుకు సఖ్యము కుదుర్చవలెననియు ఆయన వాంఛించుచున్నాడని నేను నిశ్చయముగా చెప్పగలను. కాని బ్రిటిషువారిపై ద్వేషము పరితముగా ప్రబలియున్నదనియు, బ్రిటిషువారలవలంబించుచున్న పద్ధతివలన హిందూ మహమ్మదీయ స్పర్ధలు హెచ్చినవనియు గమనింపదగియున్నది. ఇట్లు జరుగునని బ్రిటిషు ప్రభుత్వమునకు తెలియుననియు, ఇట్లు జరుగవలెనని వారు వాంఛించుచుండిరనియు భారతీయులలో చాలామంది తలచుచున్నారు. వావెలునియామకం విషయమై భారతపత్రికలు సదభిప్రాయము వెల్లడించినవి. స్థితిగతులెంత విషమముగానున్నవో గ్రహించుట అత్యవసరము. రాజీచేయనియెడల మిత్రమండలి విజయానంతరము బ్రిటనుకును పాశ్చాత్య ప్రపంచమునకును అసియాలో గొప్ప కష్టము లేర్పడును. యుద్ధము సాగినకొలది, ఆహారస్థితి దుర్భరమగుచున్నకొలది ప్రభుత్వము వారికిని ప్రజలకును మనస్సమాధానము హెచ్చుచున్నది. ఇది యిట్లుండ ప్రపంచ సంధిసభ దృష్టి గోచరమగుచున్నది. లండనునందలి ఇండియామంత్రి నియమించునారు ఆసభలో భారతదేశ ప్రతినిధులుగానుండ వీలులేదను విషయము యిప్పుడు స్పష్టముగా తెలిసికొనవలెను.

మండు వస్తువుల కంట్రోలు

బొంబాయి, ఆగస్టు 14:—

మండు వస్తువుల (డ్రగ్స్) ధరలకు కూడా కంట్రోలును యేర్పరుస్తారు అని యీ వారం బొంబాయిలో జరిగినసభకు అధ్యక్షతవహించిన ఇండియాప్రభుత్వం సివిలు సప్లయిలు పరిశ్రమలు కార్యదర్శియైన ఎం. ఎస్. ఏ. హైదరీగారు చెప్పారు. దేశంలో ప్రజలందరికిన్ని న్యాయమైన ధరలకు అన్ని విధములైన మందుదినుసులున్నుకూడా లభించేలాను చెయ్యడానికి యిండియా ప్రభుత్వంవారు దీక్షపూనా రనిరి.

మద్రాసు కార్పొరేషను.

పూండి రిజర్వాయరు నామకరణం

కోరంలేనందువల్ల సభ నిలిపి వేయబడెను

మదరాసు, ఆగస్టు 18:—

మదరాసు కార్పొరేషనువారు కట్టించిన పూండి రిజర్వాయరునకు "సత్యమూర్తి సాగర్" అను పేరు పెట్టాలని కోరుచు ఆ విషయము చర్చించుటకు నేర్పాటు చేయబడిన ప్రత్యేకసభ నిన్న సాయంకాలము 5 గంటలకు జరుగవలసి యుండెను. సభకు కాంగ్రెసు సభ్యులును మరి కొద్ది మందియు కలసి 18 మంది మాత్రం వచ్చియుండిరి. 20 మంది కనీసం వుంటేగాని సభ జరుగ వీలులేదు. యునైటెడు మునిసిపలు పార్టీసభ్యులు సభలోనికి రాక ప్రక్కగదిలో కూర్చొనియున్నారు. కాంగ్రెసుపార్టీ విప్పులు ఎంతప్రయత్నించినను మరి ఒక్కసభ్యుడైనా సభలోనికి రాలేదు. 15 నిముసాలు గంట మ్రోగినపిమ్మట మేయరు వచ్చి తగినసంఖ్యలేదని సభాసమావేశం కాన్పట్లే ప్రకటించి తమ గదిలోనికి పోయిరి.

తరువాత కాంగ్రెసుపార్టీ సభ్యులందరు రెండవ సభకు ఉండకవెడలి పోయిరి. వేరొకసభ యిదే విషయం చర్చించుటకు జరుపవలసినదిగా మేయరుకి రిక్విజిషను కాంగ్రెసుపార్టీసభ్యులు రాసియిచ్చిరి.

రెండవ స్పెషలుసభయు, సాధారణ సభయు తరువాత జరిగినపుడు యునైటెడు పార్టీవారును స్వతంత్రులును సభలో నుండిరి.

వెంకటస్వామినాయుడుగారి ప్రకటన

ఈ విషయమై కాంగ్రెసు మునిసిపు పార్టీనాయకులగు కె. వెంకటస్వామినాయుడుగారు యిట్లు వ్రాయుచున్నారు:—

"యునైటెడు మునిసిపలు పార్టీసభ్యులును, యూరోపియనులును సభాభవనమునకు వచ్చి తమస్థానాలలో కూర్చొక, కోరంలేక సభ జరుగకుండునట్లు చేసిరి. అదివరకు మేయరుగానుండి నగరాభివృద్ధికి ఎంతయు పాటుబడిన మహనీయునిపేరు చిరస్థాయిగ చేయుట కుద్దేశింపగ యిట్లు నిరోధం కలిగెను.

యునైటెడు మునిసిపలుపార్టీ సభ్యుల వైఖరిని గూర్చి నేను విమర్శింపను. మదరాసు ప్రజలే తగురీతిని నిర్ణయించగలరు."

మలబారుకి రూ 500

కార్పొరేషను సాధారణసభయందు యాకూబుహుస్సేను పతి తిరిగి సభ్యురాలుగ చేర్చుకొనబడెను.

మలబారులో కలరాబాధ తొలగించుటకు సహాయం సూచనగ రూ 500 ఒసంగవలెనని ఎం. గోపాలమీనవనుగారు తీర్మానం ప్రతిపాదించిరి. దామోదరం నాయుడుగారు బలపరచుచు ప్రభుత్వంవారు చేయవలసిన సహాయం అంతా చేయాలని కోరిరి.

ఆరోగ్యశాఖ డైరెక్టరు అదిశేషనుగారు చరకు బదులుచెప్పుచు, కాలికటులో మొత్తం 1800 కలరాకేసులన చనిపోయికాని వారాకి 1500 కాదనియు, జూనునెలనుండి యిప్పటికి మలబారుజిల్లా మొత్తంపై 25000 చనిపోయిరనియు, 50 మంది ఉద్యోగులను వివిధ ప్రాంతములనుండి అచ్చోటికి పంపి కలరా వ్యాపించకుండ అరికట్టుచున్నామనియు చెప్పిరి. ఫెయిరుప్లేను దుకాణాలలో బియ్యంసరకు చెడుగా నుండనపిర్యాదులగూర్చి తణికీ ఉద్యోగులు 10 మందిని ప్రభుత్వంవారు నియమించిరనియు, ఆరోగ్యశాఖవారు నిర్లక్ష్యంగా నుండలేదని చెప్పిరి. తీర్మానం అంగీకరించబడెను.

కమిషనరు పెర్సనలు అసిస్టెంటుగనున్న ఎం. వరదరాజులునాయుడుగారి పని నవంబరువరకు ఉండాలని తీర్మానించబడెను.

ఉత్తర మదరాసు తీరమున సముద్రం నేలను కోలేస్తున్నందున కట్టడం కట్టుటకు ఖర్చులో తామేమీ భాగం పంచుకోమని కార్పొరేషనువారు తీర్మానించిరి. ఈ విషయం 1931 నుండి చర్చింపబడుచున్నది. కార్పొరేషనువారు 7-7-1942 లో గావించిన పైరీతితీర్మానం మార్చుకోదలచుకోలేదని యిపుడు తీర్మానించిరి.

ఉద్యోగులకు అలవెన్సు

కార్పొరేషను ఉద్యోగులలో నెలకు 85 నుండి 150 వరకు జీతం గలవారికి రూ 5 కరువు అలవెన్సు యివ్వాలని తీర్మానించబడెను.

పూండిరిజర్వాయరునందు చేపలను పెంచి, దానిరాబడిలో కొంతవంతు కార్పొరేషనుకి చెందునట్లు నిర్ణయించాలని ప్రభుత్వంవారికి సూచిస్తూ తీర్మానించబడెను.

యం. సి. సి. హాకీ

మదరాసు, ఆగస్టు 18:—

నిన్న సాయంత్రం పైపందెములలో మదరాసుగార్డ్సు జట్టు స్పెన్సర్స్ జట్టును 2-1 గోలులతోను, యం. సి. టి. ప్రాత బాలుర సంఘము రిజర్వుపోలీసు జట్టును 1-0 గోలుతోను ఓడించెను.

ఆంధ్ర జిల్లాల ఖనిజసంపద

భూగర్భ పరిశోధనలఫలితం

కేంద్ర భూగర్భశాస్త్రపరిశోధక ఉద్యోగులు చెన్నరాష్ట్రమునందు 1942-43 సం॥ నందు గావించిన పరిశోధనాఫలితములపై మద్రాసుప్రభుత్వ డెవలప్‌మెంటు డిపార్టుమెంటువారి క్రిందిప్రకటనను గావిస్తున్నారు. అందు ఆంధ్రజిల్లాలకు సంబంధించిన భాగముల నిచట పొందుపరచుచున్నాము.

కడపజిల్లాలో జమ్మలమడుగుకు 8 మైళ్ల దూరానవున్న గండికోటవద్ద పెన్నపైన ఆనకట్ట కట్టుటకు అనువుగకలదునని నిర్ణయించబడెను. రాయచోటి కదిరిగిరిమధ్యనున్న కడప జిల్లాలోని పాపఘ్ని నదిపై వేలిగల్లువద్ద ఆనకట్టు కట్టు విషయమై పరిశీలించబడెనుగాని ప్రయోజనము లేదని తేలినది.

సీసము

రాయల సీమలోని కొట్లూరు గాగసానపల్లె జంగమరాజుపల్లె కోనెలకుంట్ల బసవపురం, చిట్యాలలోని సీసపు ఖనిజములు డా॥ బి. సి. రాయిగారిచే పరీక్షించబడెను. అచ్చటచ్చట సీసగంధకిదము కనిపించుచున్నవి. ఇవి చాలా సంవత్సరముల క్రితమే కనుగొనబడెను. కాని ఇదికూడా అట్టే ప్రయోజన మున్నట్లు లేదు.

ముఖ్యముగ కర్నూలుజిల్లాలోని ద్రోణాచలం తాలూకాలోని చిట్యాలవద్ద మద్రాసు ప్రభుత్వమువారి కోర్కెపై ప్రత్యేకము పరిశీలించబడెను. అక్కడగూడా సీసగంధకిదము కొలదిగా మిగిత ద్రవ్యములతో కనుపించెను గాని మంచిది కనిపించలేదు. అదివర కెచ్చట హెచ్చుగా ఖనిజ మున్నదని చెప్పినను అది ఒక చోట నుండెను. తదుపరి అది తీసివేయబడెను. ఇంకా హెచ్చుగా నున్నట్లు అంత ప్రయోజన మున్నట్లు తోచదని డా॥ రాయిగారు వ్రాస్తున్నారు.

తెల్లసుద్ద

కర్నూలు, అనంతపురము, కడప మండలాలలో అచ్చటచ్చట మట్టిని శ్రీ యం. యస్. బాలసుందరంగారు పరీక్షించిరి. బేతంచర్ల రైల్వేస్టేషనుకు ఆగ్నేయమున గూడుఫర్లాంగులమారములో తెల్లనిసుద్ద మధ్యమధ్య పచ్చని చారలలో కానవచ్చుచున్నది. ఇది బేతంచర్లకు పెహుసుగానున్నది. దగ్గరనున్న అంచాపురానికి 2½ ఫర్లాంగుల మారములో అచ్చటచ్చట ఇట్టి సుద్దకానవచ్చుచున్నది. అక్కడకు కొన్నివందల టన్నుల సుద్దనుట్టి దొరకవచ్చును. గనికి ఆగ్నేయంగా మూడుమైళ్లలోగూడా ఇట్టి సుద్దయే కానవచ్చును. ఏనగానిపల్లె సంస్థానంలో పొలుకూరు వందరవరములలో మంచిమట్టి దొరుకుచున్నది. ఇందు కొంత సున్నపుపొరలుకూడా ఉన్నట్లున్నది.

తాడిపత్రికి దక్షిణంగానున్న బాలాపురంవద్ద మంచి తెల్లనిసుద్ద ఒకచోట నాల్గు ఆడుగుల మందాన కనిపించింది. అది ఎంతఉండునో తెలియదు. కాని ఉన్నంతవరకు ఉపయోగకారిగా నుండును.

బొలకమన్ను

కడపజిల్లాలో హస్తవరంవద్ద బాలనమట్టి యున్నది. కొంచెమించుమించు ఎర్రచేత కలిగిన తెల్లనిమట్టి అనవచ్చు. ప్యారీకంపెనీవారు దానిని స్టోక్‌పేర్ పైపులకు ఉపయోగిస్తున్నారు. గేదెలకు నైరుతిగా 1-1/9 మైళ్ల దూరాన చాలా పేలటన్నుల మట్టిదొరుకును. ఇక్కడ స్టోన్‌పేర్ పైపులకంపెనీవారు పనిచేయుచున్నారు. కోడూరుకు నైరుతిగా 5½ మైళ్లలో శేషాచలం రిజర్వు ఫారెస్టులో అంతకన్న తక్కువగా నున్నది.

బొగ్గు

పశ్చిమగోదావరి జిల్లాలోని జెడదనూరుకు 3½ ఫర్లాంగులు నైరుతిగా ఒకచోట 235, మరియొకచోట 236 అడుగులవరకు త్రవ్వబడెను. అక్కడ బొగ్గుపొరకు ఛాయలు గనిపించుచున్నవి. ఇంకను ఈ పరిశోధన సాగుచున్నది. నెల్లూరుజిల్లా ఆత్మకూరు గనుల ప్రాంతమునగూడా పరిశోధన జరుగుచున్నది.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 18:—

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	82-0-0	82-12-0
,, ,, ,,	84-8-0	85-0-0
,, బజారుధర ,,		

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి

చెక్కురకం	స్టాకులేదు	
ఎక్సుపెల్లర్	160-0-0	163-0-0

టెంకాయనూనె 88 పౌనులు గల

డబ్బా 1-కి	15-4-9	
ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	190-0-0	

చక్కెర

కాన్పూరు	43-15-3	46-5-3

1943 ఆగస్టు 19 వ తేదీ గురువారము సా॥ 6-15 గం॥లకు మద్రాసు బిలండ్ గ్రౌండ్సులో సివిల్ డిఫెన్సుయొక్కయు, సెంట్‌జాన్ అంబ్యులెన్సు బ్రిగేడ్ సర్వీసులయొక్కయు, ప్రదర్శనమును సివిల్ డిఫెన్సుబండ్ల డ్రిల్లింగునూ జరుగును. సదరు ప్రదర్శనమును గౌ. రాజప్రతినిధిగారు తిలకించి వందనములను స్వీకరింతురు.

ప్రజ లందరు వచ్చిచూడుడు.

ప్రేక్షకులు సాయంత్రము 5-45 గం.లకు ముందుగానే గ్రౌండ్సులో హాజరై యుండవలెను.

(సం.) హెచ్. డి. లాతాం,
ఏ. ఆర్. పి. కంట్రోలరు.

మీరు కొనేటప్పుడు శ్రేష్ఠమైనదే చౌకగనుండును

Time

"శ్రేష్ఠమైనదే చౌకైనది" అనే సిద్ధాంతం సత్యమే నని ఫేవర్-లూబా గడియారాన్ని ధరించేవారు నేడు నిర్ధారణ చేస్తున్నారు.

యీ విలువైన గడియారాలు, చౌక బారు గడియారాలకంటే కొంచెం ఖరీదెక్కువ. కాని, అవి దీర్ఘకాలం, ఖచ్చితంగా పనిచేయడంవల్ల వాటిపై పెట్టుబడి, లాభదాయకమైనదే.

ఫేవర్ లూబా & కంపెనీ, లిమిటెడ్.
బొంబాయి — కలకత్తా.

FAVRE-LEUBA
AND COMPANY LIMITED
BOMBAY - CALCUTTA

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



ఉక్కుద్వారా చూచుట

జీవితంలో ప్రతి విషయానికి, మంచి నేత్రదృష్టి ముఖ్యాతి ముఖ్యమైనది.

సులోచనాల అద్దాలు, వాటిని బిగించు ఫ్రేములకు వాడే ఉక్కుతోనే, తయారుచేయబడును. యీ సహాయం లేందే మనలో చాలమంది యే పని చేయలేము.

ఈ విధంగా, మన జీవనోపాధికి మనం ఉక్కుమీదనే ఆధారపడియున్నాము.

TATA and SKOB

తాతా అండ్ స్కోబ్,

తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ & ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్ వారినే ప్రకటింపబడినది.

T. N. 3298

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.